RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 68 | గురువారం, ఏప్రిల్ 11, 2024 | పేజీలు : 4

## టెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

హైదరాబాద్: టెట్ 2024 దరఖాస్తు గడువును పొడిగించింది తెలంగాణ ప్రభుత్వం. బుధవారంతో టెట్ దరఖాస్తు గడువు ముగియడంతో.. దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది. మరో 10 రోజులు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 20వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది విద్యాశాఖ. ఈ నెల 11 నుండి 20వ తేదీ వరకు అప్లికేషన్ ఎడిట్ చేసుకోవడానికి అవకాశాన్ని కూడా కల్పించింది. మంగళవారం సాయంత్రం నాటికి మొత్తం 1,93,135 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. పేపర్ 1కు 72,771 దరఖాస్తులు రాగా.. పేపర్ 2కు 1,20,364 వచ్చాయని తెలిపింది. ఇక, టెట్ పరీక్ష మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు జరగనుంది. జూన్ 12న ఫలితాలను వెల్లడిస్తారు.

## ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందోత్సాహాలతో ఈదుల్ ఫితర్ జరుపుకోవాలని, అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లింలు ఒక నెలపాటు కఠిన ఉపవాసాల తర్వాత జరుపుకునే రంజాన్ పండుగను వారి కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## మాకు ప్రజల మద్దతు మరింత పెరిగింది

### లోక్‌సభ ఎన్నికలపై ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూస్‌వీక్‌కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. న్యూస్‌వీక్ ప్రెసిడెంట్ సీఈఓ దేవ్ ప్రగద్, గ్లోబల్ ఎడిటర్ ఇన్ చీఫ్ నాన్సీ కూపర్, ఆసియా ఎడిటోరియల్ డైరెక్టర్ డానిష్ మంజూర్ భట్‌లతో కలిసి దాదాపు 90 నిమిషాల పాటు ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.

ఈ సందర్భంగా బోయే ఎన్నికలు, భారతదేశ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ, సైనిక, ప్రజాస్వామ్యం, దౌత్యం సహా దేశంలోని అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే చైనాతో భారత్ సంబంధాలు, సరిహద్దు వివాదం, అభివృద్ధి కార్యకలాపాలు, అమలు చేసిన ప్రాజెక్టులు, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడారు. 'మా ప్రభుత్వం "సబ్ కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్" నినాదంతో పని చేసింది. మన కార్యక్రమాల ప్రయోజనం మరొకరికి అందితే అది వారికి కూడా చేరుతుందని ప్రజలు నమ్ముతున్నారు. భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడాన్ని ప్రజలు చూశారు. భారతదేశం త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనేది అందరి కోరిక. సాధారణంగా రెండవ టర్మ్ ముగిసే సమయానికి ప్రభుత్వాలు ప్రజల మద్దతును కోల్పోతాయి. గత కొన్నేళ్లగా ప్రపంచంలో ప్రభుత్వాలపై అసంతృప్తి కూడా పెరిగింది. అయితే ఇక్కడ భారత్‌లో మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు మరింత పెరుగుతోంది' అని మోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛపై మోదీ మాట్లాడుతూ మనది ప్రజాస్వామ్యమన్నారు. 'మన రాజ్యాంగంలో అలా చెప్పడమే కాదు, మన వారసత్వంలోనూ ఉంది. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 600 మిలియన్లకు పైగా ప్రజలు ఓటు వేశారు. కేవలం కొన్ని నెలల్లో, 970 మిలియన్లకు పైగా అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. స్థిరమైన ఓటరు పాల్గొనడం అనేది భారత ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసానికి భారీ కొలమానం. భారతదేశం అంతటా పది లక్షలకు పైగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయనున్నారు. పని చేసే పద్ధతి ఉన్నప్పుడే భారతదేశం వంటి ప్రజాస్వామ్యం మనుగడ సాగించగలదు. ఈ విషయంలో మన మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. మా దగ్గర దాదాపు 1.5 లక్షల రిజిస్టర్డ్ మీడియా పబ్లికేషన్స్ ఉన్నాయి. వందల కొద్దీ న్యూస్ ఛానెల్స్ ఉన్నాయి. కొంతమంది వ్యక్తులు వారి ఆలోచనా విధానాలు, భావాలు మరియు ఆకాంక్షల కారణంగా భారతదేశ ప్రజలతో సంబంధాలు కోల్పోయారు. అలాంటి వ్యక్తులు ప్రత్యామ్నాయంగా వారి స్వంత ఎకో చాంబర్‌లో నివసిస్తున్నారు.

మీడియా స్వేచ్ఛను హరించడమే పనిగా పెట్టుకున్నారు' అని మోడీ పేర్కొన్నారు. 'భారతీయ UPI ఉత్తమ ఉదాహరణ. మేము అనేక ఆర్థిక అడ్డంకులను తొలగించడానికి UPIని ఒక సాధారణ సాధనంగా చేసాం. డిజిటల్ లావాదేవీలకు ఇది చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

## ఎంఐఎంతో కాంగ్రెస్ దోస్తీ కుదిరింది



హైదరాబాద్: తెలంగాణలో లోక్ సభ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలన్నీ వ్యూహ ప్రతివ్యూహాలతో సై అంటే సై అంటూ తలపడుతున్నాయి.. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ చేసిన సంచలన వ్యాఖ్యలు ఆ పార్టీలో చిచ్చు రేపాయి. ఎంఐఎంతో పొత్తు కుదిరిందంటూ ఆయన బాంబు పేల్చారు.. అంతేకాకుండా.. ఓ అడుగు ముందుకేసి మరి.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ను గెలిపించాలని పార్టీ హైకమాండ్ ఆదేశించిందంటూ వ్యాఖ్యానించారు.. ఇంకేముంది.. ఇంతకాలం ఉప్పు.. నిప్పులా ఉన్న పార్టీలు.. మళ్లీ ఒక్కటయ్యాయంటూ ఫిరోజ్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అటు రాజకీయాల్లో.. ఇటు నెట్టింట వైరల్ గా మారాయి.

## అబద్ధాలతో చరిత్ర మారదు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ మేనిఫెస్టోపై 'ముస్లిం లీగ్ ముద్ర' ఉందని బిజెపి పదే పదే ఆరోపిస్తుండడంతో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. దేశాన్ని విభజించాలని చూసిన శక్తులతో ఎవరు చేతులు కలిపారో చరిత్ర సాక్షిగా ఉందని ఆయన అన్నారు. రాజకీయ వేదికలపై నుంచి 'అబద్ధాలు వల్లె వేయడం' ద్వారా చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య పోరు అని, భారత్‌ను సదా సంఘటితం చేసిన కాంగ్రెస్ ఒక వైపు ఉందని, దేశాన్ని విభజించే యత్నం చేసినవారు రెండవ వైపు ఉన్నారని ఆయన 'హిందీలో 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. దేశాన్ని విభజించాలని కోరుకున్న శక్తులతో చేతులు కలిపి, వారికి బలం ఇచ్చినది ఎవరో, దేశ సమైక్యత, స్వాతంత్ర్యం కోసం పోరాడింది ఎవరో చెప్పేందుకు చరిత్ర సాక్షి అని రాహుల్ పేర్కొన్నారు. "క్విట్ ఇండియా ఉద్యమం'సమయంలో బ్రిటిష్ వారి పక్కన ఎవరు నిలబడ్డారు? భారతీయ జైళ్లు కాంగ్రెస్ నాయకులతో నిండిపోయినప్పుడు దేశాన్ని విభజించిన శక్తులతో రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని ఎవరు నడిపారు?' అని ఆయన అడిగారు. రాజకీయ వేదికలపై నుంచి 'అసత్యాలు వల్లె వేయడం' ద్వారా చరిత్ర మారదని రాహుల్ అన్నారు.

## లోక్‌సభ బరిలో లాలూ ఇద్దరు కుమార్తెలు

పాట్నా : రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) బీహార్‌లో 23 లోక్‌సభ సీట్లలోకి 22 సీట్లకు తమ అభ్యర్థుల పేర్లను లాంఛనంగా ప్రకటించింది. ప్రతిపక్ష 'మహాఘట్‌బంధన్'లో భాగస్వామ్య పక్షమైన ఆర్‌జెడి 23 సీట్లకు పోటీ చేయనున్నది. పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తెలు రోహిణీ ఆచార్య, మీసా భారతి ఆర్‌జెడి అభ్యర్థులలో ఉన్నారు.



ఆర్‌జెడి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జగదానంద్ సింగ్ మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత విడుదల చేసిన ప్రకటన ప్రకారం, తన తండ్రి పలు మార్లు పోటీ చేసిన శరణ్ సీటుకు రోహిణీ ఆచార్య బరిలో ఉంటారు. దాణా కుంభకోణంలో దోషిగా నిర్ధారితుడు కావడంతో 2013లో అనర్హతకు గురయ్యేంత వరకు లాలూ యాదవ్ ఆ సీటుకు ప్రాతినిధ్యం వహించారు.



### పతంజలి క్షమాపణకు తిరస్కరించిన...

## సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పతంజలి ఔషధ ఉత్పత్తులపై తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించి బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ సమర్పించిన 'బేషరతు క్షమాపణ'ను సుప్రీం కోర్టు బుధవారం తిరస్కరించింది. న్యాయమూర్తులు హిమా కోహ్లి, అహ్సానుద్దీన్ అమానుల్లాహ్‌తో కూడిన ధర్మాసనం పతంజలిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. వారి చర్యలు సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను 'ఉద్దేశపూర్వకంగా, పదే పదే ఉల్లంఘించినవిగా' ఉన్నాయని బెంచ్ పేర్కొన్నది. పతంజలి వ్యవస్థాపకుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రజలు జీవితంలో పొరపాట్లు చేస్తుంటారని అన్నారు. అయితే, సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదిని విమర్శించింది. అటువంటి కేసులలో వ్యక్తులు ఇబ్బంది పడవలసి వస్తుందని బెంచ్ వ్యాఖ్యానించింది. 'మేము కళ్ల మూసుకుని కూర్చోలేదు & మేము ఈ కేసులో ఉదారంగా వ్యవహరించదలచుకోలేదు' అని బెంచ్ స్పష్టం చేసింది. బుధవారం విచారణ సమయలో న్యాయవాది రోహత్గి పతంజలి, సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణ, సమర్పించిన రెండు అఫిడవిట్లు, బాబా రామ్‌దేవ్ సమర్పించిన అఫిడవిట్‌ను చదివి వినిపించారు.

### ముగిసిన రాజీవ్ రతన్...

## అంత్యక్రియలు



హైదరాబాద్: గుండెపోటుతో హఠాన్మరణం పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ భౌతికకాయానికి అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నేడు నిర్వహించారు. అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు హాజరై నివాళులు అర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు. రాజీవ్ రతన్ గుండెపోటుతో మంగళవారం కన్నుమూశారు. రాజీవ్ రతన్ ప్రస్తుతం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా కొన సాగుతున్నారు. ఉదయం ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రతన్ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విచారణకు ఆయనే సారథ్యం వహించారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీగా, ఫైర్ సర్వీసెస్ డీజీగా పని చేశారు. హైదరాబాద్ రీజియన్ ఐజీగా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా వివిధ హోదాల్లో పని చేశారు. ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖను దిగ్భ్రాంతికి గురి చేసింది.

### కేజ్రీవాల్‌పై వరుస పిటిషన్లపై...

## హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: అరెస్టయి తీహార్ జైలులో జుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దరుసగా దాఖలవుతున్న పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు బుధవారం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒకసారి ఆ విషయంపై విచారణ జరిపి అది ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసిన తర్వాత పదేపదే అదే విషయమై తమ వద్దకు రావడం తగదని హైకోర్టు అభిప్రాయపడింది. సీక్వెల్స్ ఉండడానికి ఇదేమీ జేమ్స్ బాండ్ సినిమా కాదని కూడా హైకోర్టు వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన ఆప్ మాజీ ఎమ్మెల్యే సందీప్ కుమార్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ మందలించారు. కోర్టును రాజకీయ వ్యవహారంలోకి లాగేందుకు ప్రయత్నించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిటిషనర్‌కు రూ.50,000 జరిమానా విధిస్తామని జస్టిస్ మన్మోహన్ హెచ్చరించారు. సీక్వెల్స్ ఉండేందుకు ఇదేమీ జేమ్స్ బండ్ సినిమా కాదు. లెఫ్టినెంట్ గవర్నర్ దీనిపై నిర్ణయం తీసుకుంటారు. రాజకీయ వ్యవహారంలోకి మమల్ని లాగేందుకు మీరు(పిటిషనర్) ప్రయత్నిస్తున్నారు. అంతకుమించి ఏమీ లేదు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీలో తాము గవర్నర్ పాలనను విధించలేమని జస్టిస్ మన్‌మీట్ పిఎస్ అరోరాతో కూడిన ధర్మాసనం పునరుద్ఘాటించింది. పిటిషనర్ వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. రూ. 50,000 జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీచేస్తామని పిటిషనర్‌ను కోర్టు హెచ్చరించింది.



## సంపాదకీయం

# ఇండియా కూటమి కాంగ్రెస్ మ్యానిఫెస్టో

ఎలాగైనా అధికారంలోకి రావాలి.. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.. ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపొందించినట్టు కనిపిస్తోంది. స్వాతంత్ర అనంతరం దేశాన్ని పరిపాలించడం మొదలుపెట్టిన కాంగ్రెస్ .. పదేళ్ల క్రితం వరకు అధికారంలో కొనసాగింది. అనేక రాష్ట్రాలను పరిపాలించింది. నాడు ఘనం.. నేడు అధ్వానం అనే సామెత తీరుగా ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గత 10 సంవత్సరాల నుంచి పోల్చి చూస్తే ఆ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. ఇలాంటి క్రమంలోనే ఆ పార్టీ ఐటీ లొసుగులు ఇటీవల వెలుగు చూసాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెట్టింది. ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలంటే కచ్చితంగా అధికారంలోకి రావాల్సిన అనివార్యత కాంగ్రెస్ పార్టీది. అందువల్లే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మేనిఫెస్టో రూపొందించింది. ఎన్నికల సమయంలో ఎలాంటి హామీలు ఇస్తామనే దానిమీద చాలావరకు రాజకీయ పార్టీలు దృష్టి పెడుతుంటాయి. గంపగుత్తగా ఓట్లను దక్కించుకునేందుకు ఆకర్షణీయమైన హామీలను తెరపైకి తెస్తుంటాయి. అలాంటి మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించింది. ఈ మేనిఫెస్టోలో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ఒక హామీని ఇచ్చింది.. ఆ హామీని కనుక ప్రజలు నమ్మితే ఇండియా కూటమిలో ఎటువంటి పార్టీల అవసరం లేకుండానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలదు. అంతేకాదు ప్రతి మహిళ ఈ హామీని గనక నమ్మితే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేయగలదు. కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించిన మేనిఫెస్టోలో ఉన్న హామీ ప్రకారం.. దేశంలోని ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు చెల్లిస్తారట. అంటే స్థూలంగా నెలకు 8,500. అంత మొత్తంలో నగదంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఒక చిన్న స్థాయి ఉద్యోగి సంపాదించే మొత్తం అది. కేవలం ఆడవారిగా పుట్టినందుకు కాంగ్రెస్ పార్టీ ఆ స్థాయిలో నజరానా ఇస్తుందన్నమాట. ఈ హామీలో చిన్నపాటి తిరకాసు ఉంది.. పేదింటి ఆడవారికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తారట. అంటే తెల్ల రేషన్ కార్డుతో ఈ పథకాన్ని అనుసంధానం చేస్తారని సమాచారం. అయినప్పటికీ ఇది చాలా పెద్ద హామీగానే లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి.. ఈ హామీని గనక అమలు చేస్తే ప్రభుత్వం మీద ప్రతి ఏడాది లక్షల కోట్ల భారం పడుతుంది..మరోవైపు నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తుందని వివిధ సర్వే సంస్థలు చెబుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల పర్వంలో ఇచ్చిపుచ్చుకోవడాలు మొదలై పోయ్యాయి. తామొస్తే ఏమిస్తామో చెప్పుకుంటూ మేనిఫెస్టోల మేజిక్‌ని జోరుగా షురూ చేశాయి జాతీయ పార్టీలు. ఈ విషయంలో మేమే ఫస్ట్ అంటూ హామీల పుస్తకాన్ని జనం ముందుంచింది హస్తం పార్టీ. ఇటీవలి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిందాన్ని గుర్తు చేస్తూ ఈసారి అంతకుమించి చేస్తాం.. అంటూ గట్టిగానే వాగ్దానం చేస్తోంది. ఆలిండియా కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను, అందులోని గ్యారంటీల పరంపరను దేశమంతా ఆసక్తిగా గమనిస్తోంది. దేశవ్యాప్తంగా మారుమోగుతున్న మోదీ చరిష్మాను, ఆయనిస్తున్న గ్యారంటీ సౌండ్‌ను గ్యారంటీలతోనే తిప్పికొట్టాలని డిసైడైంది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగానే.. పాంచ్ న్యాయ్.. పచీస్ గ్యారంటీస్.. అంటూ 48 పేజీల మేనిఫెస్టోకు కలర్‌ఫుల్ టచింగ్ ఇచ్చుకుంది కాంగ్రెస్ పార్టీ. భారతీయ జనతా పార్టీ కూడా అదే విశ్వాసాన్ని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి పథకాలు ప్రకటించడం సరికాదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటున్నారు. కానీ ఈ సమయంలో అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలు కనీసం ఆ దిశగా ఆలోచించేందుకు భయపడే పథకాన్ని తెరపైకి తీసుకొచ్చింది.

# జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అవగాహన చర్యలు చేపట్టండి

## - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య





**మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండా తీవ్రత ఎక్కువగా ఉండే సమయాలలో నేరుగా సూర్య కిరణాలూ తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో బుధవారం జాతీయ కార్యక్రమం వాతావరణ మార్పు మరియు మానవ ఆరోగ్యంపై అనే అంశం పై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రఘునాథ స్వామి తో కలిసి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, నేరుగా సూర్య కిరణాలూ తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య, విద్య, డిసాస్టర్ మానెజ్మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశు సంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ, కాలుష్య నివారణ, మున్సిపల్ కమీషనర్ శాఖల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. బయటికి వెళ్లే ప్రతి ఒక్కరు తలా పై టోపీ, టవల్ ధరించాలని, ఓ ఆర్ ఎస్ పౌడర్ కలిపిన నీటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి, పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణి చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికీ శీతల పానీయాలు కాకుండా , మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ఉండే ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం వడ దెబ్బ నుండి రక్షించుకుందాం అనే గోడ పత్రికను అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివ రావు, డి ఏ ఓ రేఖ, డి జి డబ్ల్యూ ఓ రేవతి, డి డబ్ల్యూ ఓ కృష్ణ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి









**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతా కుమారి. బుధవారం నాడు, హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, త్రాగు నీరు సరఫరా, పాఠశాలల మరమ్మత్తులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్ళు, సిఎంఆర్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల,పై దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తో పాటుగా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య , విజేందర్ రెడ్డి సంబంధిత అధికారులతోకలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అన్ని పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ అకౌంట్స్ సెర్ఫ్, డి ఆర్ డి ఏ ద్వారా చేయించడం జరుగుతుందని తెలిపారు. ఎస్టిమేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. త్వరలో గ్రౌండింగ్ పూర్తవుతుందని కలెక్టర్ సి ఎస్ కు వివరించారు. గుర్తించిన ప్రభుత్వ పాఠశాలలో అత్యవసర పనులు వచ్చే విద్యా సంవత్సరంలోపు పూర్తిచేయాలనీ కోరారు.జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, త్రాగునీరు అందించే వనరులను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు, ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ప్రారంభించిన సెంటర్స్ ల్లో ధాన్యం కొనుగోలల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండాచర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు, ఎండ కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన విధంగా ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈవో విజయ్ కుమారి, డిఆర్డిఏ పిడి సాంబశివరావు,డిపిఓ వెంకయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రఘునాథ స్వామి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, (గరుడ వార్త) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్వాల్ కు చెందిన కాజా అశోక్– వాణి దంపతులు, కుటుంబ సభ్యులు జై కృష్ణ, హారికలు, శామీర్ పేట కు చెందిన బల్లురామ్ యాదవ్– ప్రేమ దేవి దంపతులు, పరమేశ్వర్– రోహిణి దంపతులు, దేవరాజ్– లక్ష్మీ దంపతులు, శంకర్– నాగమ్మ దంపతులు, కె ఎం కృష్ణ తేజ– పూజా దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఇఫ్తార్ విందులు కులమతాలకు ప్రతీక



**శామీర్ పేట, (గరుడ వార్త) :** కులమతాలకు ప్రతీక ఇఫ్తార్ విందులని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ అన్నారు. బుధవారం రాత్రి శామీర్ పేట మండలం తూముకుంట లోని మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ ఎన్నికల పర్యవేక్షకులు గౌస్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీబుద్దీన్ మాట్లాడుతూ... ఇఫ్తార్ విందులు కులమతాలకతీతంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగలని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పలువురు హిందువులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు





**శామీర్ పేట, (గరుడ వార్త):** క్రోధి నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఉమ్మడి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం శామీర్ పేట మూడు చింతల పల్లి మండలాలతోపాటు, తూముకుంట మున్సిపల్ పరిధిలో క్రోధి నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం పచ్చ తోరణాలు ఏర్పాటు చేసుకొని ఇండ్లలో తీపి వంటలు, షడ్రుచులతో పచ్చడి చేసుకొని సేవించారు. బంధు, మిత్రులకు నూతన ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో పండితులు నిర్వహించిన నూతన పంచాంగ శ్రవణం విని వారి వారి రాశి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో ఎంతో ఉత్సాహంగా తెలుసుకున్నారు.

# అలియాబాద్ గ్రామ పెద్దల సమక్షంలో పంచాంగ శ్రవణం



**శామీర్ పేట (గరుడ వార్త):** ఆకుపచ్చని మామిడి తోరణాలతో ఇంటిగుమ్మాలని అలంకరించి, షడ్రుచులతో ఉగాది పచ్చడిని చేసుకొని అంగరంగ వైభవంగా గ్రామాల్లో తెలుగువారి నూతన సంవత్సర ఉగాది పండగను జరుపుకున్నారు. ఉగాది పండగ రోజు గ్రామ పెద్దలంతా కలిసి గ్రామ పురోహితుడు వినిపించే పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు. అందులో భాగంగానే అలియాబాద్ గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ పురోహితుడు వద్దకు వెళ్లి గ్రామ పెద్దలంతా పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు అలియాబాద్ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తెలుగువారికి ఉగాది పండుగ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. తెలుగు వారికి ఉగాది పండుగ నూతన సంవత్సరంతో పాటుగా నూతన ఉత్తేజాన్ని కూడా తీసుకొస్తుందన్నారు. అందుకే ప్రతి ఉగాది పండుగ రోజు వారి వారి రాశి ఫలితాలను చూసుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుందన్నారు.

# సెయింట్ మేరీస్ సెంటర్ బడిలో రంజాన్ వేడుకలు




**శామీర్ పేట, (గరుడ వార్త):** తుర్కపల్లి సెయింట్ మేరీ సెంటర్ బడిలో రంజాన్ వేడుకలు బుధవారం జరుపుకున్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి స్నేహబంధంతో ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏళ్లు తిరుపతి రెడ్డి పాల్గొని కులమతాలకు సంబంధం లేకుండా అందరూ స్నేహబంధాలతో కలిసి ఉండాలని తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ ఏళ్లు వరప్రసాద్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు, విద్యార్థిని, విద్యార్థి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి గ్రేస్ మేడం, గౌసియా మేడం, స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.


# భాగ్యనగరానికి డేంజర్ బెల్స్



**హైదరాబాద్:** వేసవి వచ్చేసింది. మార్చిలోనే మాడు పగిలేలా ఎండలు దంచికొట్టాయి. ఏప్రిల్‌లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కుపైగా నమోదవుతున్నాయి. ఇంకా మే నెల మిగిలే ఉంది. రోహిణి కార్తెలో రోకళ్లు పగిలేలా ఎండలు కొట్టడం ఖాయం. మరోవైపు వాతావరణ శాఖ ఇప్పటికే ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తోంది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో అన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ క్రమంలో భాగ్యనగరానికి బిగ్ అలర్ట్ తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పేలా లేవు అన్న అంశం తాజాగా తెరపైకి వచ్చింది. ఇప్పటికే బెంగళూరు నీటి ఎద్దడితో అల్లాడుతోంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇటీవల వెల్లడించిన ఓ అధ్యయనంలో కాంక్రీట్ నిర్మాణాలు పది రెట్లు పెరగడం కారణంగా భూగర్భ నీటిమట్టాలు 79 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పరిస్థితి ఏమిటి అన్న చర్చ జరుగుతోంది. బెంగళూరు పట్టణ విస్తరణ 1973లో 8 శాతం ఉండగా, 2023 నాటికి 93.3 శాతానికి పెరిగింది. ఈమేరకు నీటి వనరులు పెరగలేదు. పట్టణ విస్తరణ పెరగడానికి, నీటి మట్టాలు తగ్గడానికి బలమైన సంబంధం ఉందని అధ్యయనం తెలిపింది. పట్టణం అంతా కాంక్రీట్ జంగిల్ కావడంతో నీరు ఇంకే అవకాశం లేక భూగర్భ జలాలు క్రమంగా పడిపోతూ వచ్చాయని వెల్లడించింది. ఇప్పుడు హైదరాబాద్‌ను ఈ నివేదిక భయపెడుతోంది. వాస్తవానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రికార్డుల ప్రకారం హైదరాబాద్‌లో 185 నోటిఫైడ్ నీటి కుంటలు ఉన్నాయి. అయితే వీటిలో ఎక్కువ శాతం కలుషితం అవగా 20 వనరులు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో హైదరాబాద్‌కు కూడా నీటి సమస్య తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోటిన్నర జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మహానగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, సింగూర్, మంజీరా, కృష్ణా 1,2, 3, గోదావరి ఫేజ్ –1 నుంచి నీటి సరఫరా జరుగుతుందని జలమండలి అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని కోర్ సిటీ ఉఊఓఅ 1098 ఓఒఆ, ఖాఖీ ఏరియాల్లో 270ఓఒఆ, మిషన్ భగీరథ 150 ఓఒఆ సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 4.12శాతం నీటి సరఫరాకు డిమాండ్ పెరిగిందన్నారు అధికారులు. హైదరాబాద్ మహానగరంలో నీటి సమస్యపై 1700 ప్రాంతాలు, 37వేల ఇండ్లలో సర్వే చేయించిన వాటర్ బోర్డు, డిమాండ్‌కు కారణం గ్రౌండ్ వాటర్ తగ్గడమే అని తేల్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు వస్తాయనే ఇంకుడుగుంతలు లేని వాళ్ళు ఖచ్చితంగా ఏర్పాటు చేసేలా ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 37 మందికి నోటీసులు కూడా జీహెచ్ఎంసీ నుంచి ఇచ్చినట్లు వివరించారు. నగరంలో వాటర్ సమస్య ఉన్నప్పటికీ గత ఏడాది మార్చి నెలలో 21వేల మంది కస్టమర్స్ వాటర్ ట్యాంకర్లు అడిగితే, ఇప్పుడు 31వేల ట్యాంకర్లకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. మహానగర వ్యాప్తంగా 78 ఫిల్లింగ్ స్టేషన్లు ఉంటే 700 ట్యాంకర్లు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇక, రాబోయే రోజుల్లో డిమాండ్ మరింత పెరిగేటువంటి అవకాశం ఉన్నది. ఇప్పుడు ఒక నెల రోజుల్లో 1,50,000 ట్రిప్పులు నీళ్లను అందిస్తుంటే, మేలో రెండు లక్షల 50 వేలు, జూన్ జూలైలో మూడు లక్షల వారికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందని వాటర్ బోర్డు అంచనా వేస్తోంది. వీటన్నిటిని తట్టుకోవాలంటే ఇప్పుడున్న ట్యాంకర్లతో పాటు మరొక 300 ట్యాంకర్లను సైతం పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే 300 మంది డ్రైవర్లను సైతం తీసుకున్నామని, రెండు వందల మంది వరకు రిపోర్ట్ కూడా చేశారని వివరించారు. ఇక డొమెస్టిక్‌తో పాటు బేవరేజ్‌కు సైతం నీటిని సరఫరా చేస్తున్నామని బేవరేజ్ కంపెనీలు వాటర్ బోర్డ్‌కు ఎంతో ముఖ్యమైనదని ఎలాంటి పరిస్థితులు వచ్చిన బేవరేజ్ కు వాటర్ ను ఆపే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్. డొమెస్టిక్ కంటే బేవరేజ్ నుంచే దాదాపు కేవలం 40 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. అయితే నగరానికి సరిపడేంత నీటి లభ్యత ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు చేర్చేందుకు కావలసిన ట్యాంకర్లు ఎక్విప్మెంట్ మ్యాన్ పవర్ మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదని, వాటన్నిటిని వచ్చే వారం పది రోజుల్లోనే సెట్ రైట్ చేస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు అన్ని వస్తువులు కల్పిస్తామని అన్నారు దానికిషోర్. ప్రస్తుతానికి గ్రేటర్ హైదరాబాద్‌లో 2వేల ఓఒఆ వాటర్ ను సప్లై చేస్తున్నామని భవిష్యత్తులో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామంటున్నారు. సోషల్ బిల్డప్ చేయడమే కాకుండా? ఎమర్జెన్సీ పంపింకు సైతం ఏర్పాటు చేశామని జల మండలి అధికారులు తెలిపారు. నగర ప్రజలకు బెంగళూరు తరహా ఇబ్బందులు రావని రాబోవని పేర్కొన్నారు. కానీ అధికారుల ఏర్పాట్లు ఒకవైపు, గ్రౌండ్ లెవెల్ లో డిమాండ్ మరోవైపు చూస్తుంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో నీటి కటకట తప్పే విధంగా లేదు అన్నట్లుగానే అనిపిస్తుంది. కానీ అధికారులు మాత్రం ధీమాతో ఉన్నారు. చూడాలి మరీ రాబోయే రెండు నెలల కాలాన్ని అధికారులు ఎలా హ్యాండిల్ చేస్తారో..! ఇప్పటికే సిటీ ఔట్‌కట్స్‌లో తీవ్ర నీటి సమస్య మొదలైంది. ఈ నేపథ్యంలో? ఇప్పటికైనా వర్షపునీరు భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీటి గుంతలు ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. లేదంటే హైదరాబాద్ కూడా త్వరలోనే మరో బెంగళూరు అవుతుందని హెచ్చరిస్తున్నారు.



# అటు ఆ రాముడూ ఇటు ఆత్మారాముడూ...!




శ్రీరామచంద్రుడి ఆహారంలో ఏ ఏ పదార్థాలుండేవి అన్న చర్చ ఆ మధ్య జరిగింది. అదే విషయం మీద అదేదో సినిమాను ఒక ఓటీటీ వేదిక వెనక్కి తీసుకుంది కూడా. ఆ కాలంలో రాముడు తాను పుట్టిన దేశంలో వంశంలో కులంలో ఏమి ఆహారం తినే ఆనవాయితీ ఉండేదో అదే తిని ఉంటాడు. కావాలంటే, వాల్మీకి రామాయణాన్ని సంస్కృతంలో చదువుకుని లేదా పుల్లెల శ్రీరామచంద్రుడు వంటి విద్వాంసుడి అనువాదాలు చదువుకుని తెలుసుకుంటే సరిపోతుంది. శ్రీరాముడు దేవుని అవతారమే తప్ప తానే దేవుడు కాదు కదా? ధర్మానికి ఏదో గ్లాని కలిగిందని మానవజన్మ ఎత్తి భూలోకం మీదికి వచ్చాడు. మనిషి పుట్టుక ఎత్తినందుకు, ఆహారనిద్రలు కష్టసుఖాలు వివాహసంతానాలు అన్నీ తప్పవు. మనలాగే జీవించి, మనలాగే బాధలూ బాదరబందీలూ అనుభవించాడు కాబట్టి, రాముడు మనసుకు దగ్గరగా అనిపిస్తాడేమో? కించిత్ కష్టానికి కూడా రామా అనుకుంటాం, అపచారం జరిగితే హేరామ్ అంటాం. తెగదెంపులు చేసుకోవాలంటే రాంరాం అనేస్తాం. రాముడెంతగా మన సంస్కృతిలో భాగమయ్యాడంటే, ఎంత రంగనాయకమ్మ అయితే మాత్రం రామరామ అనుకోరా? అని శ్రీరమణ గారు చమత్కరించారు! ఆకలేసినప్పుడు ఆత్మారాముడు అల్లాడిపోతున్నాడంటాము. అంటే మనలోపల ఉన్నది రాముడేనని అర్థం. ఆయనను పస్తు పెట్టకూడదు కదా? త్యాగరాజులూ రామదాసులు కూడా రాముడిని పాడుకుంటూ అన్నంలో కూడా రాముడిని చూసుకున్నారు కానీ, ఉపవాసాలు ఉండలేదు. తనకు మాలిన ధర్మం ఉండదన్నట్టే, దైవం కూడా ఉండదు. అన్నానికీ రాముడికీ మధ్య పోటీ రాకూడదు! ఆత్మారాముడికీ రాముడికీ పంతం వస్తే, రెండువైపులా రాములే కదా? ఎవరు గెలవాలి? రాముడిని అడ్డం పెట్టుకుని ఈ ఏడాది ఎన్నికలను అమోఘంగా, అమేయంగా గెలిచేయాలని నరేంద్రమోదీ ఆయన పరివారం అనుకుంటున్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కలిగించిన భక్తిపారవశ్యాలు దేశప్రజలలో సజీవంగా ఉన్నాయని, పోలింగ్ దాకా పదిలంగా ఉంటాయని నమ్ముతున్నారు. శతాబ్దాల ఆరాటం ఫలించిన శుభతరుణం అనీ, కూలిన ఆత్మాభిమాన కేతనం తిరిగి రెపరెపలాడుతోందని చెప్పుకుంటున్న మాటలు రాజకీయ ఎంపికను తిరుగులేకుండా ప్రభావితం చేస్తాయని ఆశిస్తున్నారు. వాళ్లు అనుకోవడమే కాదు, మీడియా కూడా అదే వాస్తవాన్ని మోదీ ఇంటి కోడై కూస్తోంది. జట్టు కట్టలేని బలహీనతతో తమంతట తామే ఓటమిభావనలోకి కుంగిపోతున్న ప్రతిపక్షం కూడా మూడోసారి మోదీ విజయాన్ని ముందస్తుగానే అంగీకరిస్తున్నట్టు కనిపిస్తున్నది. మోదీ బృందానికి ఇప్పుడు కావలసినది కేవల విజయం కాదు, ఘనాతి ఘన విజయం! దేన్నైనా తిరగరాయగల, దేన్నైనా నిర్వచించగల, వెయ్యేళ్ల భవితవ్యాన్ని శాసించగల తిరుగులేని విజయం! మరి రాముడు అందుకు సహకరిస్తాడా? అంతగా సహకరిస్తాడా? తనకొక ఆలయం నిర్మించినందుకు కొంత ప్రసన్నత కలిగి ఉండవచ్చును కానీ, అంతకు మించిన విచక్షణ ఆ రామచంద్రప్రభువుకు ఉంటుంది కదా? ఎదుటి పక్షంలో రావణాసురుడు నిలబడి సవాల్ విసురుతుంటే, బహుశా, బాలరాముని కరుణాకటాక్షం మోదీ పైనే ప్రసరించే అవకాశం ఉండవచ్చు. కానీ, అవతలి పక్షంలో అశేషప్రజానీకంలోని 'ఆత్మా రాముడు' నిలబడితే, శ్రీరాముడికి పెద్ద సంకటమే వచ్చి పడుతుంది. ఇప్పుడటువంటి క్లిష్టపరిస్థితి ఏదో వచ్చిపడుతున్నట్టుంది. అసలుకే మోసం రాకపోయినా, 400 సంఖ్యచుట్టూ పెట్టుకున్న ఆశలకు గండి పడే ప్రమాదం కనిపిస్తోంది. కొంతమంది కేంద్రమంత్రులు ఆ మాట అననే అన్నారు. దేశప్రజలు రామభక్తి తాదాత్మ్యంలో ఓలలాడుతుంటే, వారి దృష్టి మళ్లించడానికి ప్రతిపక్షం ఏవేవో వివాదాలు తెస్తోందని. ఉత్తరం–దక్షిణం తగాదా గురించి ఆ మాట వచ్చింది. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్రాలు ఇచ్చే పన్ను ఆదాయం, రాష్ట్రాలకు దక్కే కేంద్ర కేటాయింపుల గురించిన ప్రస్తావన వచ్చింది. 'ఇట్లాగైతే కష్టం మరి, దక్షిణాది వాళ్లం ఆలోచించుకోవలసి వస్తుంది' అని కర్ణాటక కు చెందిన ఒక నాయకుడు అన్నాడు. తరువాత, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకంగా ఢిల్లీలో ధర్నా చేశాడు. ఆయనకు కేరళ నుంచి, తమిళనాడు నుంచి మద్దతు వచ్చింది. ఇండియా కూటమిలోని ముఖ్యమంత్రులందరూ ఢిల్లీకి వెళ్లడమో, మద్దతు చెప్పడమో చేశారు. 400 గమ్యం చేరాలంటే దక్షిణ దిక్కున కూడా కొన్ని విజయాలు కావాలి. ఈ వివాదం వాతావరణాన్ని దారి మళ్లిస్తోందని బీజేపీకి అనిపించింది. అనిపిస్తే, దాన్ని విస్మరించి అప్రధానం చేయాలి కదా, లేదు, ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి దీనికి జవాబు ఇచ్చే క్రమంలో మరింత ప్రాధాన్యం సమకూర్చారు! ఈ ఉత్తర, దక్షిణ చర్చ ఏదో సాధిస్తుందని కాదు కానీ, రామాలయ వాతావరణంలో కూడా దక్షిణాది ఎడంగా, పెడగా ఉండడమే మోదీ ప్రభుత్వానికి జీర్ణం కావడం లేదు. దేశంలో ఈ వైవిధ్యం ఏమిటి? ఇంకా ప్రశ్నలు మిగిలి ఉండడమేమిటి? కేంద్రాన్ని పట్టుకుని లెక్కలూ పత్రాలూ అడగడమేమిటి? ఈ పరిస్థితి కొనసాగకూడదని ఉన్నది కానీ, 400 లక్ష్యం చేరితే తప్పితే ఇటువంటి 'అరాచకాలు' సరిదిద్దడం కూడా సాధ్యం కాదు మరి! బడ్జెట్ సమావేశాలు కాగానే, అవసరమైన రాచకార్యాలూ తీసుకోవలసిన కీలకనిర్ణయాలూ తీసుకుని ఎన్నికల షెడ్యూలు ప్రకటించవచ్చుననుకుంటే, ఇప్పుడీ ఢిల్లీ ముట్టడి ముప్పు వచ్చి పడింది. ఈ వారం పదిరోజుల్లో ఎన్నికల తేదీల ప్రకటన వచ్చాక, రాజకీయ ప్రచార కార్యక్రమాల షెడ్యూలు ఒకటి, ఆధ్యాత్మిక కార్యక్రమాల షెడ్యూలు ఒకటి, విడివిడిగా రంగంలోకి దిగుతాయి. శోభాయాత్రల సందడి ఎన్నికల హడావిడికి సమీపంగా ఉంటే బాగుంటుందన్న ఆకాంక్షలూ ఉంటాయి. భక్తి వాతావరణం నుంచి రాజకీయ లాభం పిండుకోవాలని ఆశిస్తుంటే, ఏమిటి ఈ పంజాబ్ హర్యానా రైతులు మద్దతు ధర అంటూ వార్తావరణాన్ని అంతటినీ ఆక్రమిస్తున్నారు? కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం ఆర్థికవ్యవస్థను కుప్పకూల్చడమే అంటూ మార్కెట్ వాదులు సిద్ధాంతాలు చేస్తున్నారు. ఆ డిమాండ్ ఆమోదించే ప్రసక్తే లేదని కేంద్రప్రభుత్వం తేల్చిచెప్పింది. కానీ, వ్యవసాయోత్పత్తుల ధరలు ఏ ప్రాతిపదికన నిర్ణయించాలో సిఫారసు చేసిన స్వామినాథన్‌కు, మద్దతు ధర కోసం ఉద్యమించి స్వయంగా రైతు నాయకుడైన చరణ్ సింగ్‌కు ఈ ప్రభుత్వమే భారతరత్న ప్రకటించింది! ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టడమెలాగో తెలియడమే కాదు, దీర్ఘకాలం నిర్బంధాన్ని సహించగలిగిన సత్తా కూడా కలిగిన రైతాంగం ఇప్పుడు దేశరాజధానిలో మోహరించింది. వారు ఎంతవరకు విజయం సాధిస్తారో తెలియదు కానీ, ఇప్పుడు మాత్రం మోదీ పరివారం కోరుకున్న ఉద్వేగాల వ్యాప్తిని నిరోధించే ప్రయత్నం చేస్తున్నారు. పరిస్థితి చేతిలో లేకుండా పోయిందని, జనహృదయాలను ఆవరించడంలో మోదీ విజయవంతమయ్యారని బాధపడడం మానేసి, ప్రతిపక్షాలు ప్రజల వాస్తవ సమస్యలను మళ్లీ రంగం మీదికి తేవడానికి తమవంతు ప్రయత్నం చేయడం మంచిది. మహాబలశాలి అయిన ప్రత్యర్థిని నిలువరించడానికి చిన్నదో పెద్దదో ఏదో చేయలేకపోతే, పిల్లిలో ఎలుక ఐక్యం అయిపోయినట్టు, అధికారప్రవంతిలో కలిసిపోవడం మంచిది. ప్రజల ధ్యానను తమవైపే నిలుపుకోవడానికి వివిధ పక్షాలు ప్రయత్నించడం సహజం. అన్నిరకాల శక్తియుక్తులూ హంగులూ కలిగిన పక్షం, ఆ ప్రయత్నం విజయవంతంగాను, విస్తృతంగానూ చేయగలదు. అలాగని, ప్రజలు ఎప్పుడూ తమ ఆలోచనల మీద, మనోభావాల మీద అదుపు లేకుండా ఉంటారని అనుకోవడం కూడా పొరపాటు. అతి పెద్ద కృత్రిమ సంరంభం నుంచి కూడా ఆకులు అల్లాడిన సవ్వడి వైపు వారు దృష్టి మళ్లించుకోగలరు. కాకపోతే, అందుకు మానవప్రయత్నం కావాలి. దేవుడిని తమ పార్టీలో చేర్చుకున్నామని గర్విస్తున్నవాళ్లు కూడా, చేసింది మానవప్రయత్నమే. రాముడు ఆలయాల్లోనే కాదు, అందరిలోనూ ఉన్నాడని ఆధ్యాత్మికవాదులే చెబుతుంటారు. చరాచర ప్రకృతిలో, సమస్త జీవరాశిలో దైవం ఉనికిని గుర్తించడమే గొప్ప తాత్వికత అని నమ్ముతారు. మనుగడ పోరాటం చేస్తూనే, దైవాన్ని ధ్యానించుకోవాలని తుకారాం, కబీర్ వంటి వారు బోధించారు. ప్రజలు తమ జీవనపోరాటం చేయ వలసిందే, అధిక ధరల మీద, అవినీతి మీద, విద్వేష వాతావరణం మీద, నిరుద్యోగం మీద, ఆర్థిక అంతరాల మీద పోరాడవలసిందే. మరో మార్గం లేదు. తన నామాన్ని జపించుకుంటూ కర్తవ్యాన్ని విస్మరిస్తే రాముడు సంతోషించడని భక్తులకు తెలుసు. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే లాభం లేదని పెద్దలే చెబుతారు. ఆత్మారాముడి ఆకలి తీర్చకపోతే, రాముడి ఆకలి మాత్రం ఎట్లా తీరుతుంది?

# పట్టా సర్వే నంబర్లు వేసి ప్రభుత్వ భూమి కబ్జా




**పటాన్‌చెరు :** ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి ఇళ్లు కట్టి అమ్మేసుకున్నారు. పదేళ్ల క్రితం జరిగిన ఈ కబ్జా పర్వంపై అధికారులు చర్యలకు ఉపక్రమించడంతో ఆ ఇళ్లను కొనుగోలు చేసి వారు లబోదిబోమంటున్నారు. పట్టా భూమికి చెందిన సర్వే నంబర్లు వేసి పక్కనే ఉన్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని స్వాహా చేసిన ఉదంతం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో వెలుగులోకి వచ్చింది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బందంకొమ్ము ప్రాంతంలో కృష్ణ బృందావన్ కాలనీ పేరిట ఏడేళ్ల క్రితం వేసిన లేఅవుట్‌లో జరిగిన అక్రమాలపై జిల్లా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వ భూమి ఉన్న 343 సర్వే నంబర్‌ను ఆనుకుని ఉన్న 345, 346, 347, 348, 349, 350, 351, 357, 358, 359, 360 తదితర సర్వే నంబర్లలో 12 ఎకరాల విస్తీర్ణంలో అప్పట్లో రియల్టర్లు లేఅవుట్ చేశారు. ఇందుకు హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఈ లేఅవుట్‌లో పక్కనే ఉన్న 343 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూములను కలిపేసుకున్నారు. అప్పటి ప్రభుత్వంలోని జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో నాలుగు నుంచి ఐదెకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి లేఅవుట్‌లో కలుపుకున్నారు. ఈ భూమికి తమ పట్టా నంబర్లు వేశారు. ఎల్ఆర్ఎస్ నిబంధనలకు విరుద్ధంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ నుంచి అనుమతులు తీసుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మధ్య తరగతి వేతన జీవులు బ్యాంకుల్లో లోన్లు తీసుకుని ఇళ్లను కొనుగోలు చేశారు. మున్సిపాలిటీ అనుమతులను చూసి బ్యాంకులూ కోట్లాది రూపాయల రుణాలు మంజూరు చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగి సదరు లేఅవుట్‌ను సర్వే చేశారు. పెద్దఎత్తున ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తేలడంతో చర్యలకు ఉపక్రమించారు.

# పుర పీఠం ఎవరిదో?




**వనపర్తి టౌన్ :** పుర పీఠ ఎవరికి దక్కనున్నదో నేడు తేలను న్నది. మూడు నెలలుగా వనపర్తి మునిసిపాలిటీలో నెలకొన్న చిక్కుముడి వీడే సమయం ఆసన్నమైంది. ఎన్నో నాటకీయ పరిణామాల మధ్య నెలకొన్న సందిగ్ధతకు నేడు శుభం కార్డు పడనుంది. అప్పట్లో చైర్మన్, వైస్ చైర్మన్ తీరును వ్యతిరేకించి ముదిరిన ముసలంతో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దీంతో రంగంలోకి దిగిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అసమ్మతి కౌన్సిలర్లతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. కానీ ఫలితం దక్కలేదు. చివరిగా వారికున్న రాజకీయ అనుభవం తో అవిశ్వాసం లేకుండా చేయగలిగారే కానీ, చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవుల ను మాత్రం కాపాడలేక పోయారు. ఎట్టకేలకు నేడు ఉదయం 11 గంటలకు వనపర్తి మునిసిపాలిటీకి కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక జరగనుంది. కొత్త సభ్యుల ఎన్నిక సంగ్రామంలో వనపర్తి మునిసిపాలిటీలో రోజుకో మలుపు తిరగడంతో క్యాంపు రాజకీయాలకు దారి తీసింది. 25 మంది సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నుంచి అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇద్దరు సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల తరువాత బీజేపీ పార్టీకి చెందిన మరో ఇద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ బలం 9కి చేరింది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు మార్చి 30న పార్టీకి రాజీనామా చేసి ఏప్రిల్ ఒకటిన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో కాంగ్రెస్ బలం 17కు చేరింది.

# షర్మిళ దూకుడుకి కారణం ఎవరు



**కడప:** షర్మిల అంత ధైర్యంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు? ఆమె వెనుకున్నది ఎవరు? చంద్రబాబా? కాంగ్రెస్ హై కమాండ్ ఉందా? సొంత అన్నపై ఆ స్థాయిలో ఎందుకు విరుచుకుపడుతున్నారు? ఇలా రకరకాల చర్చ కొనసాగుతోంది. ఆమెకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జగన్ సోదరి కావడంతోనే ఏం చేయలేరన్న ధీమానా? మరో కారణం ఉందా? అసలు షర్మిల వెనుక ఉన్నది ఎవరు? ఇప్పుడు అందరి నోట ఇదే వినిపిస్తోంది. బలమైన చర్చ నడుస్తోంది. జగన్ ను రాజకీయ ప్రత్యర్థులు కూడా అనలేని మాటలను షర్మిల అనగలుగుతున్నారు. బలమైన ఆరోపణలు చేయగలుగుతున్నారు. షర్మిల వెనుక ఉండి చంద్రబాబు నాటకం ఆడిస్తున్నారని తరచు వైసిపి నేతలు ఆరోపిస్తుంటారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం, ఏపీ రాజకీయాల వైపు రావడం, పీసీసీ పగ్గాలు అందుకోవడం వెనుక చంద్రబాబు వ్యూహాలు ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం షర్మిల రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతున్నారు. కడప జిల్లా నుంచి లోక్సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ప్రధానంగా బాబాయ్ హత్య కేసును ప్రస్తావిస్తూ జగన్ పై విరుచుకుపడుతున్నారు. అవినాష్ వెనుక జగన్ ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఏకంగా కడప నడిబొడ్డులోనే సౌండ్ చేస్తున్నారు. సాధారణంగా రాష్ట్రంలో విపక్ష నేతలే కడపలో విమర్శలు చేసేందుకు వెనుకడుగు వేస్తారు. అటువంటిది షర్మిల నిర్భయంగా ఆరోపణలు చేస్తుండడం మాత్రం సాహసమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆమె వెనుక బలమైన శక్తి ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అది చంద్రబాబుకు మించి ఉండొచ్చు అని భావిస్తున్నారు. వాస్తవానికి సొంత పార్టీతో ఫెయిల్ అయిన తర్వాత షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించారు. తెలంగాణ రాజకీయాలకు మాత్రమే పరిమితం కావాలని భావించారు. కనీసం ఆమె ఏపీ వైపు చూసేందుకు కూడా ఇష్టపడలేదు. కానీ ఉన్నట్టుండి పరిస్థితి మారింది. కర్ణాటక కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ ఎంటరయ్యారు. షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని షర్మిల భావించారు. అందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఒప్పుకోలేదు. దీంతో షర్మిల తప్పనిసరి పరిస్థితుల్లో ఏపీకి రావాల్సి వచ్చిందని టాక్ నడిచింది. కానీ షర్మిల ఏపీ వైపు రావడానికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డి అని తెలుస్తోంది. కష్టకాలంలో ఉండగా తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు అందుకున్న రేవంత్ దూకుడుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపైకి నిలపగలిగారు. పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు. రేవంత్ రెడ్డి ఉదంతాన్ని ఉదాహరణగా తీసుకునే షర్మిల ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు తీసుకుని దూకుడుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణతో పాటు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఏపీకి సంబంధించి రాజకీయ నేతల మూలాలు ఈ రెండు రాష్ట్రాల్లో ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాదులో ఏపీలోని ప్రతి రాజకీయ నేతల ఆస్తులు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో నేతలు తగ్గి వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో వైసిపి నేతలు అతీతులు కాదు. అందుకే వారి దూకుడుకు కళ్లెం వేసి షర్మిల ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో పరిస్థితులను చూసి ఇక్కడ షర్మిల స్వేచ్ఛగా రాజకీయాలు చేయగలుగుతున్నారు. వైసిపి తో పాటు జగన్ పై షర్మిల బలమైన ఆరోపణలు చేస్తుండగా.. ఆ స్థాయిలో షర్మిలపై వైసీపీ నేతలు విరుచుకు పడడం లేదు. ఒకటి తెలంగాణలో ఆస్తులు తో పాటు వ్యాపారాలు.. మరోవైపు షర్మిల వైయస్ బిడ్డ కావడంతో వైసిపి నేతలకు ఎటూ పాలు పోవడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే షర్మిల దూకుడు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని స్పష్టమైంది. రేవంత్ మాదిరిగా దూకుడుగా వ్యవహరించి ఏపీకి భావి నాయకురాలిగా అవతరించాలని షర్మిల భావిస్తున్నారు. మరి ఆమె ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి. రంగంలోకి ఐప్యాక్ ఇప్పుడు ఐప్యాక్ ఏపీలో అన్ని పార్టీలకు పని చేస్తోంది. మీరు చదివింది నిజమే. వైసిపి తో పాటు ప్రత్యర్థి పార్టీలకు సైతం ఐప్యాక్ సేవలందిస్తోంది. ప్రత్యర్థి పార్టీలను పలుచన చేసేందుకు ఆ టీం చేయని ప్రయత్నాలు లేవు. లోకేష్ పాదయాత్ర సమయంలో అయితే వందలాది మంది రంగంలోకి దిగారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు.. కనికట్టు చేసే ప్రయత్నం చేశారు. కానీ ఇవేవీ పట్టించుకోని లోకేష్ పాదయాత్రను పూర్తి చేయగలిగారు. అయితే ఇప్పుడు ఐప్యాక్ టీం షర్మిల కోసం పనిచేస్తోంది. ప్రస్తుతం కడప జిల్లాలో షర్మిల పర్యటిస్తున్నారు. అధికార పార్టీతో పాటు అన్న పై విరుచుకుపడుతున్నారు. దీంతో ఎలాగోలా షర్మిలను అడ్డుకోవాలని ఐ ప్యాక్ టీం రంగంలోకి దిగింది. పలుచన చేసే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. ఎడిటింగ్ చేసిన ఆ వీడియో ఇట్టే దొరికిపోతోంది. పాదయాత్ర కడపలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాను షర్మిల ఫ్యాన్ అంటూ ఒక యువకుడు మైక్ తీసుకున్నాడు. సాక్షి స్క్రిప్ట్ యధావిధిగా చదివేశాడు. 2011 నుంచి జగన్ ప్రజల కోసం పనిచేస్తున్నారని.. ఆయన చెప్పిన ప్రతి హామీని నెరవేర్చారని? జగన్ చెప్పిన దాన్ని చేసి తీరుతాడని భారీ డైలాగ్ కొట్టాడు. మీ కుటుంబ సమస్యలను తెచ్చి రాజకీయాలు చేయకండి అంటూ షర్మిలకు సలహా ఇచ్చాడు. ఆ కుర్రాడి మాట తీరు చూస్తుంటే కచ్చితంగా ప్రామిటింగ్ కనిపిస్తోంది. అయినా ఆగ్రహానికి లోను కాకుండా షర్మిల సమయస్ఫూర్తిగా వ్యవహరించారు. నేను నువ్వు అభిమానించే నేత కోసం 3200 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశానని.. అలాంటి సొంత చెల్లి బతుకుకునే రోడ్డున పడేశాడంటూ షర్మిల మాట్లాడడంతో ఆ యువకుడి నోటి మాట రాలేదు. అయితే ఐపాక్ టీం ఇక్కడే తన తెలివితేటలను ప్రదర్శించింది. ఆ యువకుడి మాటలనే హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తోంది. అయితే ఐప్యాక్ టీమ్ కు ఈ తరహా ప్రయత్నాలు కొత్త కాదు. గత ఎన్నికలకు ముందు నుంచి వైసీపీతో పాటు జగన్ తరుపున ఈ టీం పని చేస్తోంది. ప్రజల్లో వర్గ విభేదాలను సృష్టించడం ఈ టీంకు అలవాటైన విద్య. ముఖ్యంగా సోషల్ మీడియాని వేదికగా చేసుకుని ఎటువంటి ప్రచారాన్నైనా రక్తి కట్టించగల నేర్పరి. దీనికి వైసీపీ సోషల్ మీడియా విభాగం ఎలాగూ తోడు ఉంటుంది. సజ్జల భార్గవ్ నేతృత్వంలోని ఈ టీం కూడా చక్కగా పనిచేస్తోంది. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీకి షర్మిల నుంచి భారీ డ్యామేజ్ జరుగుతోంది. అందుకే అటు ఐ ప్యాక్ టీం తో పాటు ఇటు సజ్జల భార్గవ్ నేతృత్వంలోని సోషల్ మీడియా టీం పూర్తిగా షర్మిలపైనే దృష్టి పెట్టింది. కానీ ఇటువంటి ప్రయత్నాలను షర్మిల లైట్ తీసుకుంటున్నారు. కనీసం పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు.

## హత్యా..? ఆత్మహత్య







**తాడేపల్లి:** బ్రహ్మానందపురం ఫారెస్ట్ లో మృతదేహం కలకలం రేపింది. ఎయిమ్స్ రోడ్డులోని ఫారెస్ట్ లో చెట్టుకు వేలాడుతున్న గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని వాకర్స్ గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు నార్త్ ఇండియాకు చెందిన వ్యక్తిలా ఉన్నాడని యువకుడిని హత్య చేసి చెట్టుకి ఉరివేసి ఉండొచ్చని భావిస్తున్నారు.

## వలస బతుకులకు వెట్టి తప్పదాయే

### -బాల కార్మికులపై జాలి లేదాయే -బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వైనం -నిదురపోతున్న జిల్లా యంత్రాంగం -నిప్పుల కుంపటిలో రక్తపు చెమటలు -వసతులు కల్పించని ఇటుకబట్టిల యజమాన్యం



**పెద్దపల్లి:** వలస బతుకులకు వెట్టి తప్పదనుకుంటే... పోనీ బాల కార్మికులతో పనులు చేయించు కోవద్దని చట్టాలు, ప్రభుత్వం బలంగా చెపుతున్నా అధికారులు కళ్ళు మూసుకొని కార్యాలయంకు పరిమితం అవుతున్నారు. వారిపై జాలి చూపే నాథులు లేకపాయే.. బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వారికి చదువు లేక వారి తల్లితండ్రుల మాదిరి ఈ ఇటుక బట్టీల్లో జీవితం మగ్గి పోవలిసిందేనా... నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండలో ఆ అమాయక కార్మికులు రక్తపు చెమటలు చిందిస్తుంటే యాజమాన్యం మాత్రం వారికి ఎలాంటి వసతులు కలిపించలేదు కదా, వారు మాత్రం ఏసీల్లో సేద తీరుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల ఐదున మండలంలోని రాఘవపూర్ రంగంపల్లి మధ్యలో గల ఓ ఇటుక బట్టీలో పనులు చేస్తున్న వలస కార్మికులతో పాటు బాల కార్మికులు కూడా కనిపించారు. ఫోటోలు తీస్తుండగా పిల్లలు అక్కడి నుండి జారుకోవడం కనిపించింది కొద్దిసేపు ఆ పరిసర ప్రాంతాలను గమనించగా అక్కడ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు ఆ నిప్పుల కుంపటి కురిపిస్తున్న ఎండలో వారు చేస్తున్న పనులు దయగలవారి ఎవరి కళ్ళు అయినా చెమర్చక తప్పదు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎండల విషయంలో తగిన సూచనలు సలహాలు అందిస్తున్న ఇక్కడ వీరికి మాత్రం ఎలాంటి వి వర్తించదనే చెప్పాలి. మరి ఇటుక బట్టీల యాజమాన్యంకు వేరే చట్టాన్ని అమలు చేస్తున్నారో ఏమో తెలియదు కానీ ఇటు వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా కూడా ఈ ఇటుక బట్టిలపై ఏ అధికారి దృష్టిసారంచకపోవడం శోచనీయం. జిల్లా కార్మిక, ఆరోగ్య శాఖ అధికారు లతోపాటు పలు శాఖల అధికారులు ఈ విషయంలో కార్యాలయాలకే పరిమితం అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు పైగా ఇటుకబట్టి యాజమాన్యాల ధన బలం ముందు అధికారులు తేలిపోతున్నారనే విషయం పలు సందర్భాల్లో తేటతెల్లమైంది కూడా. గతంలో కార్మికులపై జరిగిన దాడులకు విసిగెత్తి ఇక్కడి నుండి వెళ్ళిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ అక్కడ పనులు లేక పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి రాక తప్పడం లేదు. అయితే వీరికి అనుకూలంగా ఉన్న చట్టాలతో కార్మికులను సమయ పాలన లేకుండా తీవ్రమైన ఎండల్లో పనులు చేయించుకుంటున్నారు. వీరి కోసం పోరాటం చేస్తున్న పలు సంఘాలు ఉన్నా, వీరికి ఎలాంటి న్యాయం జరగడం లేదు. అందరూ చట్టాలను అనుకూలంగా మార్చుకుంటున్నారే కానీ వీరికి మాత్రం ఫలాలు అందించడంలో ఒక అడుగు వెనకనే వుంటున్నది. నిత్యం వందలాది కార్మికులు రోగాల బారిన పడి లేవలేని పరిస్థితుల్లో ఉన్నా వాళ్లకు సరైన వైద్యం అందించడంలో యాజమాన్యాలు విఫల మవుతున్నారనడానికి ఇదివరకు జరిగిన కొన్ని మరణాలే సాక్ష్యం. మరణాలను, హత్యలను కప్పిపుచ్చడంలో కూడా మన ఇటుక బట్టీల యాజమాన్యాలకు అలవాటైన విషయం అందరికి విదితమే. కార్మికులకు పంచభక్ష పరమాన్నం లేకున్నా ఉండేందుకు కనీస సౌకర్యాలు, తమ పిల్లలకు కాసింత చదువు. వీటిని బట్టీల యాజమాన్యం కలిపిస్తే వారే దేవుళ్ళు అంటారేమో ఈ అమాయకుపు వలస కార్మికులు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## యువగళం పాదయాత్రను కళ్లకు కట్టిన "శకారంభం"

### - యువనేత నారా లోకేష్ చేతులమీదుగా పుస్తకావిష్కరణ



**ఉండవల్లి:** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు అక్షర రూపమిస్తూ సీనియర్ జర్నలిస్టు పెమ్మరాజు కృష్ణకిషోర్ రచించిన "శకారంభం" పుస్తకాన్ని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ ఆవిష్కరించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత 27-1-2023న ప్రారంభమైన యువగళం పాదయాత్ర... 97 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2300 గ్రామాల మీదుగా 226రోజులపాటు కొనసాగి గాజువాక పరిధిలోని అగనంపూడి వద్ద జనవరి 18-12-2023న ముగిసింది. 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ తొలి రోజు నుంచి ముగింపు వరకూ యువగళం జరిగిన తీరు, ఎన్ని అడ్డంకులు ఎదురైనా లోకేష్ పట్టుదలతో ముందుకు సాగిన విధానాన్ని శకారంభం పుస్తకంలో కళ్లకు కట్టారు. జగన్ పాలనలో బాధితులుగా మారిన వివిధవర్గాల ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తూ లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ప్రతి ఘట్టాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ప్రజాచైతన్యమే లక్ష్యంగా జైత్రయాత్రలా సాగిన యువగళం రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిందన్నారు. చారిత్రాత్మక పాదయాత్రకు అక్షరరూపమిచ్చిన మిత్రుడు కృష్ణకిషోర్ అభినందనీయులని, యువగళం ప్రధాన ఘట్టాలను రైజ్ యువర్ వాయిస్ యూ ట్యూబ్ ఛానల్ ద్వారా ఆయన ప్రజలకు చేరవేశారని గుర్తుచేశారు. శకారంభం పుస్తక ప్రచురణకర్త బొడ్డు వెంకటరమణ చౌదరితోపాటు ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ యువనేత లోకేష్ అభినందనలు తెలిపారు.

## కిం కర్తవ్యం - ఖాళీ అవుతున్న జనసేన



**ఏలూరు:** ఎన్నికలన్నాక ప్రతి పార్టీకి అసంతృప్తులు సహజం. టికెట్ దక్కలేదనో.. సరైన గౌరవం లభించలేదనో చాలామంది నేతలు పార్టీలను వీడుతారు. ప్రత్యర్థి పార్టీల్లో చేరుతారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందే వైసిపి పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చుతూ జాబితాలను విడుదల చేసింది. దీంతో చాలామంది నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పారు. ప్రత్యర్థి పార్టీలో చేరారు. తరువాత పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ 31 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలను జనసేన, బిజెపికి విడిచి పెట్టాల్సి వచ్చింది. ఇలా కోల్పోయిన నియోజకవర్గాల్లో టిడిపి నేతలు పార్టీని వీడారు. వైసీపీలో చేరారు. ఇప్పుడు ఆ వంతు జనసేనకు వచ్చింది. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన వారికి టిక్కెట్ దక్కలేదు. దీంతో వారంతా అసంతృప్తితో ఉన్నారు. ఇక్కడే వైసిపి వ్యూహం పన్నింది. అసంతృప్తితో ఉన్న వారిని వైసీపీలోకి రప్పిస్తోంది. దీంతో జనసేనలో ఒక రకమైన గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పొత్తులో భాగంగా జనసేనకు 40 వరకు అసెంబ్లీ స్థానాలు దక్కుతాయని అంతా భావించారు. అటు జన సైనికులు సైతం అదే అంచనా తో ఉండేవారు. పవన్ సైతం తక్కువ సీట్లు ఇస్తే ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కీలక నేతలకు టికెట్లు ఖాయమని సంకేతాలు ఇచ్చారు. నియోజకవర్గాల్లో పని చేసుకోవాలని సూచించారు. అయితే పొత్తు మూడు పార్టీల మధ్య ఉండడంతో సీట్ల లెక్క మారింది. ఆశించిన నియోజకవర్గాల సంఖ్య మారింది. సహజంగానే పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న జనసేన కీలక నాయకులకు పవన్ టికెట్లు ఇవ్వలేకపోయారు. ఇది వారిలో అసంతృప్తికి కారణమైంది. అగ్నికి ఆజ్యం పోసేలా వైసీపీ వ్యవహరిస్తుండడంతో.. జనసేన కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. వైసీపీలో చేరుతున్నారు. ఇటీవల జనసేన పై ఆకర్ష్ ప్రయోగం ఫలిస్తోంది. చాలామంది నేతలు వైసీపీని వీడి జనసేనలో చేరుతున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన పోతిన మహేష్ తాజాగా వైసీపీలో చేరడానికి డిసైడ్ అయ్యారు. ముమ్మిడివరం, అమలాపురం ఇన్చార్జులు పితాని బాలకృష్ణ, శెట్టిబత్తుల రాజబాబు జనసేనకు రాజీనామా చేశారు. ఇటీవల జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఏలూరు జిల్లా కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డివి రావు సైతం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అయితే ఇలా రాజీనామా చేస్తున్న నేతలంతా గత ఎన్నికల్లో పోటీ చేసినవారే. త్రిముఖ పోటీలో మూడో స్థానంలో నిలిచిన వారే. అయితే పవన్ ఈ పరిణామాలన్నింటినీ ఊహించారు. పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు విషయంలో.. చాలామందికి అన్యాయం తప్పదని భావించారు. అందుకే పార్టీ శ్రేణులను ముందు నుంచే అలర్ట్ చేస్తున్నారు. తన నిర్ణయాన్ని గౌరవించిన వారే తనవారని.. అతిక్రమించిన వారు తన వారు కాదని.. అటువంటి వారు అవసరం లేదని కూడా తేల్చి చెప్పారు. ఇప్పుడు ఒక్కొక్కరుగా జనసేన నేతలు వైసీపీలో చేరడాన్ని పవన్ సైతం లైట్ తీసుకుంటున్నారు. పవన్ అభిమానించేవారు ఈసారి తప్పకుండా ఓటర్లుగా మారుతారని విశ్వసిస్తున్నారు. అందుకే నేతలు పార్టీని వీడినా.. పెద్దగా పట్టించుకోవడం లేదు. అటు నేతలు వెళుతున్న జనసైనికులు మాత్రం పెద్ద హైరానా పడటం లేదు. కాపులే త్యాగాలు చేయాలా న్ని రోజులు పవన్ చర్యలను పోతిన మహేష్ సమర్థిస్తూ వచ్చారు. కానీ పొత్తులో భాగంగా జనసేన తక్కువ సీట్లు తీసుకోవడాన్ని సహించలేకపోయారు. పొత్తులో భాగంగా టిడిపి బిజెపికి సీట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని.. కానీ జనసేన త్యాగం చేయడాన్ని పోతిన మహేష్ తప్పు పడుతున్నారు. అది కూడా ఒక కమ్మ నాయకుడి కోసం కాపు నేత త్యాగం చెయ్యాలా అని ప్రశ్నిస్తున్నారు. పవన్ తీసుకునే నిర్ణయాలు సరికావని తేల్చి చెబుతున్నారు. గతంలో పవన్ చేసిన వ్యాఖ్యలను సైతం పోతిన మహేష్ గుర్తు చేశారు. 15 నుంచి 20 సీట్లు టిడిపి ఇస్తే తీసుకోవాలా? తమ పార్టీకి టిడిపి కుక్క బిస్కెట్లు వేసినట్లు వేస్తే తీసుకోవాలా అని పవన్ ప్రశ్నించిన తీరును ప్రస్తావించారు. ఇప్పుడు ఏ బిస్కెట్లకు మీరు లొంగిపోయారంటూ పవన్ ను ప్రశ్నించారు. విజయవాడ వంటి రాజధాని ప్రాంతంలో తాము ఇన్నాళ్ళు జనసేన పార్టీని బతికించామని.. దానికి ప్రతిఫలంగా పవన్ తమను చంపేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేనకు జండా లేదు.. గాజు గ్లాస్ గుర్తులేదు.. అసలు జన సైనికులకు పట్టించుకునే నాధుడే లేడంటూ మహేష్ తేల్చి చెప్పారు. 40 లక్షల క్రియాశీలక కార్యకర్తలు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని కోరారు. మొత్తానికైతే కమ్మ నేత కోసం పవన్ కళ్యాణ్ కాపు నేతలను తప్పించారని పోతిన మహేష్ చేస్తున్న వ్యాఖ్యలు బాగా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా వైసీపీ శ్రేణులు ఈ కామెంట్స్ ను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నాయి.

## నాగర్ కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం


### - మహిళ మృ...తి 12 మందికి తీవ్ర గాయాలు

**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లిమండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఉగాది పర్వదినం సందర్భంగా కర్ణాటక ప్రాంతానికి చెందిన మల్లన్న భక్తులు 13మందితో కలిసి క్రూజర్లో శ్రీశైల మల్లన్న దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బిజినపల్లికి చేరుకోగానే డివైడర్ను వీరు ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ప్రాంతానికి చెందిన వందన (45) అక్కడికక్కడే మృతి చెందగా అదే ప్రాంతానికి చెందిన మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలంలో సరైన సమయానికి పోలీసులు లేకపోవడంతో ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ డివైడర్ అసంపూర్తితో పాటు సూచిక బోర్డులు లేకపోవడంతో ఎన్నో వాహనాలు ఢీకొని ఎందరో ప్రాణాలు పోయినా కానీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.

## సామాజిక సేవ అభినందనీయం

### - అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**పెద్దపల్లి:** సామాజిక సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి రెసిడెంట్స్ టీచర్స్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అయ్యప్ప టెంపుల్ వద్ద మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది పచ్చడి, భక్ష్యాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరూ వారి వారి సంఘాలకు అతీతంగా ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గాన్ని, అసోసియేషన్ సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సాదుల



వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వి. హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, కర్రే ప్రవీణ్, కనకయ్య, కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, మెతుకు తిరుపతి, కర్నె రాజు, ఫణిందర్, సలహాదారులు చాట్ల ఆగయ్య, సీనియర్ సభ్యులు రాంరెడ్డి, జీవన్ రాజు, అల్లేంకి సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, తాళ్ల నరేందర్, ఆరెపల్లి కుమారస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ హోమియో దినోత్సవ వేడుకలు


**ఏలూరు:** ప్రపంచ హోమియో దినోత్సవంలో భాగంగా బుధవారం నాడు ఏలూరు హోమియో క్లినిక్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా క్రిష్టియన్ ఫ్రెడ్రిక్ శామ్యూల్ హానిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హోమియో చికిత్స ప్రత్యేకతలపై అవగాహన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా జి రఘునాథ్ (యూనాని) డా కె ఎల్ సుభద్ర ( అయుర్వేద) హోమియో కంపౌండర్ బ్రహ్మానందం, ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండా కాలంలో సబ్జా గింజలతో ఆరోగ్యం....

ఎండాకాలం వచ్చిందంటే చాలు పసిపిల్లల దగ్గరి నుండి పెద్ద వారి వరకు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతారు. ముఖ్యంగా చాలామంది వడదెబ్బకు గురి అవుతారు. అలాగే వేడి కారణంగా అనేక సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ఇలాంటి సమయంలో సబ్జా గింజలు అనేవి ఎండాకాలంలో ఎంత ఉపయోగపడతాయి. చాలామంది సబ్జా గింజలను తక్కువ చేయడం..ఇవేమి చేస్తాయి అని అనుకుంటారు. కానీ వీటి ఉపయోగాలు.. ఆరోగ్యానికి చేసే మేలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టారు. మరి సబ్జా గింజలు ఉపయోగాలు ఏంటి..? తదితర విషయాలు తెలుసుకుందాం. శరీరాన్ని వేడి నుంచి రక్షించడంలో సబ్జా గింజలు కీలకపాత్ర పోషిస్తాయి. మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంలోను వీటి పాత్ర ఉంటుందని ఆయుర్వేదం చెబుతోంది. సబ్జా గింజలను పచ్చిగా తినలేరు. వీటిని నీటిలో నానబెట్టిన తరువాత తీసుకుంటే వీటి ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. డీహైడ్రేషన్, శ్వాసకోశ వ్యాధులు, మలబద్ధకం లాంటివాటికి సబ్జా గింజలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. కొబ్బరి నూనెలో సబ్జా గింజల పిండిని కలిపి రాయడంవల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధులను నయం చేస్తుంది. సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయటపడొచ్చు. రోజూ పడుకునే ముందు ఒక గ్లాసు సబ్జా గింజల పానీయం తాగితే మలబద్ధక సమస్య ఉండదు. అంతేకాకుండా శరీరంలో ఉన్న వ్యర్థాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలైన కడుపు మంట, ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తొలగిపోతాయి. చక్కెర వేయకుండా అలాగే సబ్జా గింజల నీటిని తాగితే మధుమేహం అదుపులోకి వస్తుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. నానబెట్టిన సబ్జా గింజలను గ్లాసు పచ్చిపాలలో వేసుకొని, కొన్ని చుక్కల వెనిలా కలిపి తాగితే టైప్2 మధుమేహంతో బాధపడే వారికి ఉపశమనం కలుగుతుంది.సబ్జా గింజలు శరీరంలో అమ్లత్వాన్ని తగ్గిస్తుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. నానబెట్టిన గింజలను తీసుకోవడం ద్వారా కడుపులోని సమస్యలను క్లియర్ చేస్తుంది. తద్వారా మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొబ్బరి నూనెలో పిండిచేసిన సబ్జా గింజలను కలిపి.. ఆ నూనెను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం ద్వారా ప్రయోజనం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



## ఈ ఫుడ్ తీసుకుంటే ఎన్నో హెల్త్ బెన్ ఫిట్స్....



మీరు ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో సరైన ఆహార పదార్థాలను తీసుకుంటే, ఇది మీ రోజును ప్రారంభంలో ఉత్సాహంగా ఉంచడవే కాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వాటిని రాత్రిపూట నానబెట్టడం వల్ల జీర్ణక్రియ మరియు పోషకాలను గ్రహించడంలో సహాయపడే ఎంజైమ్‌లను విడుదల చేయడంలో సహాయపడుతుంది. గ్రీక్ పెరుగులో అధిక మొత్తంలో ప్రోటీన్ మరియు ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగు ఆరోగ్యం మరియు జీర్ణక్రియకు సహాయపడతాయి. అదనపు రుచి కోసం, పండ్లు లేదా తేనెతో కలపండి.చియా గింజలు పోషకాహార పవర్‌హౌస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు, ఫైబర్, ప్రొటీన్‌లు సమృద్ధిగా ఉంటాయి. నీటిలో నానబెట్టినప్పుడు, అవి జీర్ణక్రియకు సహాయపడే జెల్ లాంటి స్థిరత్వాన్ని ఏర్పరుస్తాయి. బొప్పాయిలో పపైన్ వంటి ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. బొప్పాయి పండును ఖాళీ కడుపుతో తినడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. బచ్చలికూరలో ఐరన్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.


## బెండకాయలతో ఈ రోగాలన్నీ పరార్....!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలి అంటే కచ్చితంగా కూరగాయలు పండ్లు తింటూనే ఉండాలి.. వీటివల్ల మన శరీరానికి కావలసిన విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు కూడా లభిస్తాయి..బెండకాయ మొక్క మాల్వేసి కుటుంబానికి చెందిన మొక్క కావడంతో దీనిని ఫ్రై లేదా సాంబార్.. పుల్లగూర వంటివి చేసుకోవచ్చు. ఇందులో బోలెడు ఔషధ గుణాలు ఉండడం వల్ల క్యాన్సర్గుండె జబ్బులను కూడా రాకుండా చేస్తాయట. ఆయుర్వేద ప్రకారం బెండకాయ జీర్ణక్రియకు చాలా ఉపయోగపడుతుందని దీనివల్ల వేడి కూడా తగ్గుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. బెండకాయలలో ఉండే విటమిన్స్ విషయానికి వస్తే..%ూ,జ,ఖ% తో పాటు క్యాల్షియం, పొటాషియం ,ఐరన్ వంటిది పుష్కలంగా లభిస్తాయి. బెండకాయలు అతి తక్కువ క్యాలరీలు కలిగి ఉండడం వల్ల ఎక్కువ గా తినవచ్చు.బెండకాయలలో ఉండే పీచు పదార్థాలు డయాబెటిస్ రోగులను రక్తంలో ఉండే చక్కెర స్థాయిలను కూడా నియంత్రించడానికి చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల వీరికి ఎక్కువగా ఆకలి అనేది వేయకుండా చేస్తాయి.బెండకాయలలో ఉండేటువంటి పీచు పదార్థం వల్ల చెడు కొలెస్ట్రాలను కూడా తగ్గించడానికి ఉపయోగపడతాయి. అలాగే మలబద్ధక సమస్యను కూడా నివారించడానికి బెండకాయలు ఉపయోగపడతాయి. బెండకాయలలో ఉండేటువంటి విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది.బెండకాయలలో ఉండే ఫోలేట్ వల్ల గర్భిణీ స్త్రీలు వీటిని తినడం చాలా మంచిది. బెండకాయలలో విటమిన్ K ఎక్కువగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాది.బెండకాయలలో ఉండేటువంటి బీటా కెరీటం కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచడానికి చాలా ఉపయోగపడుతుందట. బెండకాయలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ క్యాన్సర్ వంటి




కణాలను సైతం పెరగకుండా నిరోధించడానికి ఉపయోగపడుతుంది. బెండకాయలలో గుండె విటమిన్-%జ% వల్ల చర్మం జుట్టు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. లేత బెండకాయలు తినడం వల్ల ఎక్కువగా అందులో పోషకాలు ఉంటాయి.. బెండకాయలను ఎన్ని విధాలుగా అయినా సరే మనం తినవచ్చు.

## శరీరంలో మంటను తగ్గించే కూరగాయలు




శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉన్న కొన్ని కూరగాయలను తెలుసుకుందాం. 1. బెల్ పెప్పర్ : విటమిన్లు %ూ, జ%, యాంటీ ఆక్సిడెంట్లు, బెల్ పెప్పర్ లేదా క్యాప్సికమ్‌తో ప్యాక్ చేయబడి మీ శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సహాయపడతాయి. 2. క్యారెట్ : క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎగా మారే వర్ణద్రవ్యం. విటమిన్ ఎ వాపును నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. 3. బీట్రూట్ : బీట్‌రూట్‌లో బీటాలైన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. టమోటాలు : అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్న టొమాటోలో లైకోపీన్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన యాంటీఆక్సిడెంట్. లైకోపీన్ యొక్క అధిక స్థాయిలు వాపును తగ్గించగలవని మరియు దీర్ఘకాలిక హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని అధ్యయనాలు చూపిస్తున్నాయి. 5. ఉల్లిపాయ : ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది.

## స్విమ్మింగ్‌తో లాభాలు తెలిస్తే...!




ఈత కొట్టడం అలవాటు మాత్రమే కాదు అవసరం కూడా. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్నిసార్లు మీరు ఈత కొట్టవలసి రావచ్చు ఈత నేర్చుకోండి. ఈత అనేది ఒక కళ, కాబట్టి మీరు ఎప్పుడైనా ఈత నేర్చుకోవచ్చు. మీరు ఈత నేర్చుకోవడంలో కొంత ఆనందాన్ని పొందుతారు. మీరు కూడా స్విమ్మింగ్ చేయాలనుకుంటే ఈ సులభమైన ట్రిక్స్ పాటిస్తే స్విమ్మింగ్ చేయవచ్చు. అయితే.. ప్రతిరోజూ ముప్పై నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల అన్ని వయసుల వారికి, ఫిట్‌నెస్ స్థాయిలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వివిధ కండరాల సమూహాలతో పనిచేసే ఈ పూర్తి-శరీర వ్యాయామంతో బలం, ఓర్పు, వశ్యత పెరుగుతుంది. అదనంగా, తక్కువ-ప్రభావ ఈత అనేది అనారోగ్యాలు లేదా కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు గొప్ప వ్యాయామం. ఈత హృదయ స్పందన రేటు మరియు రక్త ప్రవాహాన్ని పెంచడం ద్వారా గుండెను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇంకా, ఈత అనేది ఒక అద్భుతమైన క్యాలరీ-బర్నింగ్ మరియు బరువు-నిర్వహణ వ్యాయామం. నీటి రిలాక్సింగ్ ప్రభావాలు మరియు శ్వాస యొక్క లయ స్వభావం ఒత్తిడి మరియు ఆందోళన స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈత నీటిలో విశ్వాసం మరియు భద్రతను మెరుగుపరుస్తుంది మరియు ప్రాణాలను కాపాడుతుంది. మొత్తంమీద, రోజుకు 30 నిమిషాలు ఈత కొట్టడం వల్ల శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చు. అలాగే, మేము దాని అన్ని ప్రయోజనాలను జాబితా చేసాము.

## ఫ్రిజ్‌లోంచి చల్లని నీరు తాగుతున్నారా..?




ఏప్రిల్ నెల మొదలైంది. వాతావరణం మారుతోంది.. వేడిగాలులు కూడా తీవ్రంగా ఉన్నాయి. సాధారణంగా వేసవిలో దాహం తీర్చుకోవడానికి రిఫ్రిజిరేటర్‌లోని చల్లని నీటిని తాగుతారు. కానీ అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మనిషి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వల్ల చల్లటి నీరు తాగితే తక్కువ ఉష్ణోగ్రత ఉన్న నీరు కడుపులోకి వెళ్లి శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది. దీంతో శరీరంలోని శక్తి వృథా అవుతుంది. కడుపులోకి చేరిన తర్వాత, ఇది శరీరంలోని జీవక్రియను నెమ్మదిస్తుంది. చల్లటి నీరు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలను తెలుసుకుందాం. 1. ఆహారం జీర్ణం కావడానికి సమయం పడుతుంది: మీరు ఆహారం తిన్నప్పుడు, మీ కడుపులో యాసిడ్ ఉత్పత్తి అవుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. చల్లటి నీరు త్రాగడం వల్ల కడుపు ఉష్ణోగ్రత తగ్గుతుంది, ఇది యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీంతో మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువ. 2. గుండెను ఒత్తిడికి గురి చేస్తుంది: మీరు చల్లటి నీటిని తాగినప్పుడు, మీ శరీరం దానిని వేడి చేయడానికి శక్తిని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇది గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది. 3. దాహం తీర్చుతుంది: దాహం తీర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, నీటిని తీసుకోవడం వల్ల శరీరం దాహంగా అనిపిస్తుంది. హెల్త్‌లైన్ వెబ్‌సైట్ ప్రకారం, ఎవరైనా ఫ్రిజ్‌లోని చల్లని నీరు తాగితే దాహం తీరుతుంది కానీ శరీరానికి తగినంత నీరు అందడం లేదు.

## వేగంగా నడిస్తే ఏమవుతుంది....?



కోవిడ్-19 అనంతరం ప్రజలంతా ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ వహిస్తున్నారు. ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహారంతో పాటు తగిన వ్యాయమాలు, యోగ వంటివి అలవాటుగా చేసుకుంటున్నారు. ఇవన్నీంటితో పాటు రెగ్యూలర్ వాకింగ్ కూడా చేస్తుంటారు. అయితే, వాకింగ్ విషయంలో కొన్ని చిట్కాలు పాటిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతి రోజూ వాకింగ్ చేసేవారు వేగంగా నడిస్తే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజు పదివేల అడుగులు నడవడం వలన గుండె సంబంధిత సమస్యలు ఉండవు. అకాల మరణం ముప్పు కూడా తగ్గుతుందని సూచిస్తున్నారు. బీపీ, కొలెస్ట్రాల్ కూడా తగ్గిపోతాయి. వాకింగ్ చేయడం వలన ఒత్తిడి కూడా పూర్తిగా తగ్గిపోతుంది. నరాల పనితీరు కూడా బాగుంటుంది. వేగంగా నడిస్తే మెదడు పని తీరుపై అనుకూల ప్రభావం కనబడుతుంది. మూడ్ స్వింగ్స్, జ్ఞాపకశక్తి, మంచి నిద్రకి కూడా మేలు చేస్తుంది. వేగంగా నడవడం వల్ల మరేన్నో ఉపయోగాలు ఉంటాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక నివేదిక ప్రకారం.. మీరు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించుకోవాలనుకుంటే ప్రతిరోజూ గంటకు నాలుగు లేదా అంతకంటే ఎక్కువ కిలోమీటర్ల వేగంతో నడవాలని వెల్లడైంది. వాకింగ్ వేగం ఎంత ఎక్కువగా ఉంటే.. దానితో సంబంధం ఉన్న ప్రమాదం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. గంటకు 3-5 కిలోమీటర్ల సగటు నడక వేగం నెమ్మదిగా నడవడం కంటే టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 15శాతం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. వేగంగా నడవటం వల్ల మధుమేహం నివారణలో సహాయపడటమే కాకుండా అనేక సామాజిక, మానసిక మరియు శారీరక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మాములు నడక కంటే వేగంగా నడవటం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్? వంటి ముప్పు నుంచి రక్షించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. వేగంగా నడవటం వల్ల ఏరోబిక్ ఆక్టివిటీ పెరుగుతుంది. రోజూ 10 వేల అడుగులు నడవటం వల్ల గుండె సంబంధిత, అకాల మరణాల ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. బీపీ, కొలెస్ట్రాల్ సైతం నియంత్రణలో ఉంటాయి. వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది. నరాల పనితీరు మెరుగుపడుతుంది. వేగంగా నడవటం వల్ల మెదడు పనితీరుపై అనుకూల ప్రభావాన్ని చూపుతుంది.

## క్షమాపణ కోరుకున్న దేవరకొండ



ఒకప్పుడు తమ కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితుల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ వివరించారు. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ.. ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా కథ వినగానే తన తండ్రి గుర్తొచ్చారని ప్రమోషన్లలో తెలిపారు విజయ్. అందుకే మూవీలో తన రోల్ కు తండ్రి పేరైన గోవర్ధన్ అని పెట్టుకున్నట్లు చెప్పారు. తన తండ్రి ఇచ్చిన ధైర్యంతో తాను సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినట్లు కూడా వెల్లడించారు. తన కుటుంబంలో నాన్నే ఫ్యామిలీ స్టార్ అని అనేక ప్రమోషనల్ ఈవెంట్స్‌లో చెప్పిన విజయ్ దేవరకొండ.. ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. “నా హీరో, నా స్టార్. ఆయన మా కోసం, ఫ్యామిలీ కోసం ఎన్నో త్యాగాలు చేశారు. తన సంతోషాన్ని వదులుకున్నారు. ఎప్పుడైనా తప్పు చేసి ఉంటే క్షమించండి నాన్నా. నేను ఈ రోజు ఇలా ఈ స్థాయిలో ఉన్నానంటే మీరే కారణం నాన్నా” అంటూ ఎమోషనల్ అయ్యారు విజయ్. తన తండ్రి గర్వపడేలా చేసేందుకు ఎంతో కష్టపడుతున్నట్లు తెలిపారు విజయ్. చిన్న నాటి ఫోటోలను, తండ్రితో ఉన్న మెమోరీస్ ను వీడియో రూపంలో సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఆ వీడియోలో యంగ్‌గా ఉన్న గోవర్ధన్ రావును చూస్తుంటే అచ్చం విజయ్ దేవరకొండలానే కనిపిస్తున్నారు. 90స్ లో గోవర్ధన్, ఇప్పుడు విజయ్ ఒకేలా ఉన్నారని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. వీడియోను తెగ షేర్ చేస్తున్నారు. ఒకప్పుడు తమ కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితుల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ వివరించారు. రోజు మొత్తంలో ప్రతీ ఖర్చును కూడా తన తండ్రి గోవర్ధన్ డైరీల్లో రాసేవారని తెలిపారు. ఇంట్లో ఏ డైరీ ఓపెన్ చేసి చూసినా ఇవే ఉండేవని చెప్పారు. తండ్రి వల్లే తనకు బాగా ధైర్యం వచ్చిందని, ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో సినీ ఇండస్ట్రీలోకి నమ్మకంతో వచ్చానని చెప్పారు.ఇక ఫ్యామిలీ స్టార్ మూవీలో గోవర్ధన్ పాత్రలో విజయ్ దేవరకొండ, ఇందూ పాత్రలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ నటించారు. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని డైరెక్టర్ పరశురామ్ తెరకెక్కించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత దిల్? రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ సంగీతాన్ని అందించారు.

## ఏదో ఒకటి తేల్చండి సారు..?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి మూవీ రిలీజ్ విషయం పైనే చర్చ గట్టిగానే నడుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి మూవీ రిలీజ్ విషయం పైనే చర్చ గట్టిగానే నడుస్తోంది. మే9వ తేదీన ఈ సినిమాను రిలీజ్ చేస్తామని మేకర్స్ ఎప్పుడో చెప్పినా.. ఎన్నికల వలన వాయిదా తప్పదని అందరికి ముందే క్లారిటీ వచ్చేసింది. ఇక ప్రస్తుతం రిలీజ్ డేట్స్ పై ఎన్ని గాసిప్స్ వస్తున్నా కూడా పెద్దగా క్లారిటీ ఇవ్వడం లేదు. అలా అని కొత్త డేట్ కూడా ప్రకటించడం లేదు. దీంతో కల్కి మేకర్స్ పై ఫ్యాన్స్ అయితే కాస్త గుర్రుగానే ఉన్నారు. ఏదో ఒక అప్డేట్ ఇవ్వండని సోషల్ మీడియాలో రిక్వెస్ట్ పెడుతున్నారు. ఒకవేళ రిలీజ్ వాయిదా నిజమే అయితే కొత్త తేదీ అయినా ప్రకటించాలని కోరుతున్నారు. కానీ మూవీ యూనిట్ మాత్రం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో బిజీగా గడుపుతోంది. ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్లు సినీ వర్గాల్లో టాక్ జోరుగా వినిపిస్తోంది. జూన్ మొదటి లేదా రెండో వారంలో కల్కి మూవీని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ లో అనుకూలంగా ఉండే అంశంతో పాటు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని విడుదల తేదీని లాక్ చేసినట్లు సమాచారం. జూన్ ఫస్ట్ వీక్ అనంతరం ఎన్నికల వేడి తగ్గడంతోపాటు విద్యార్థులకు ఇంకా కొన్ని సెలవులు ఉండటం వల్ల ఓపెనింగ్స్ విషయంలో పెద్ద టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. పాజిటివ్ టాక్ వస్తే తిరుగేలేదు. అయితే ఈ సినిమాను వాయిదా వేసి అక్టోబర్ లేదా డిసెంబర్ లో రిలీజ్ చేయాలని కూడా మొదట మేకర్స్ భావించారట. కానీ ఇటీవల అశ్వినీ దత్ తో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్లతో సమావేశమయ్యా రు! వారంతా మే చివర్లో లేదా జూన్ లో రిలీజ్ చేయమని సలహా ఇచ్చారని టాక్. వాటిని పరిగణనలోకి తీసుకుని కొత్త డేట్ ను నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే మేకర్స్.. అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారు. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను రూ.600 కోట్ల బడ్జెట్ తో నిర్మాత అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. హాలీవుడ్ సినిమాలకు పనిచేసిన వారితో వీఎఫ్ ఎక్స్ వర్క్ చేయిస్తున్నారు. దగ్గరుండి నాగ్ అశ్విన్ అన్ని పనులు చూసుకుంటున్నారు. దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ, రాజేంద్ర ప్రసాద్, పశుపతి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. మరి చూడాలి ఈ సినిమా ఎలా ఉంటుందో!



## ఒకేసారి 50 కోట్లు!

ఇక డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై చేస్తున్న రెండు చిత్రాలకు గాను నాని రూ.50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నారట. టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. గతేడాది దసరా, హాయ్ నాన్న మూవీలతో వచ్చి రెండు హిట్లను తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అంటే సుందరానికి మూవీని తెరకెక్కించిన దర్శకుడు వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం మూవీ చేస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. 2024 ఆగస్టు 29వ తేదీన విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయింది. నాని బర్త్ డే సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్ అంచనాలు పెంచేశాయి. దసరా మూవీ తర్వాత మరోసారి మాస్ ఎలివేషన్లలో కనిపించబోతున్నారు నాని. ఎస్ జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను ఆర్ఆర్ఆర్ నిర్మాత డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే డీవీవీ దానయ్య బ్యానర్‌లో మరో సినిమాకు కూడా నాని సంతకం చేశారు. ఆ చిత్రానికి సాహో ఫేమ్ సుజిత్ దర్శకత్వం వహించనున్నారు. నాని బర్త్ డే రోజే ఈ మూవీ అనౌన్స్ చేసి.. గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. పూర్తిగా కార్టూన్స్ తో ఉన్న వీడియో ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంది. ఈ సినిమా షూటింగ్ మరికొద్ది నెలల్లో ప్రారంభం కానుంది. వచ్చే ఏడాదే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై చేస్తున్న రెండు చిత్రాలకు గాను నాని రూ.50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నారట. ఒక్కో సినిమాకు నాని రూ.25 కోట్లు అడగ్గా.. దానయ్య ఓకే చెప్పేశారని సినీ వర్గాల్లో టాక్. దీంతో నేచురల్ స్టార్ కు దానయ్య సాలిడ్ రెమ్యునరేషన్ ఇస్తున్నారన్నమాట. గత ఏడాది ముందు వరకు 20 కోట్ల వరకు వచ్చిన నాని లెక్క ఇప్పుడు ఇంకాస్త పెరిగినట్లు అర్థమవుతుంది. నాని ఎలాంటి సినిమా చేసిన నాన్ థియేట్రికల్ గానే మంచి రేట్లు వస్తుంటాయి. అక్కడే నిర్మాత సగం సేఫ్ అవుతారు. ఇక నాని డిమాండ్ కు తగ్గట్టుగానే దానయ్య అతనికి 50 కోట్ల చెక్ ఇచ్చినట్లు టాక్. ఇటీవల నాని.. దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో మరో సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే. ఎస్ ఎల్వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చేకూరి నిర్మిస్తున్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనుండగా.. ఈ మూవీ కూడా వచ్చే ఏడాది రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు నాని.. బలగం వేణుతో కూడా సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. మరి నాని కొత్త సినిమాలు ఎలా ఉంటాయో చూడాలి.





## కళ్ళతోనే నవ్వడమంటే ఇదేనేమో..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న.. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. నేషనల్ క్రష్ రష్మిక మందన్న.. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది యానిమల్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ బ్యూటీ. తన యాక్టింగ్ తో విమర్శకుల ప్రశంసలు కూడా దక్కించుకుంది. పలువురు సినీ ప్రముఖులు కూడా ఆమె నటనను మెచ్చుకున్నారు. ఈ ఏడాది లో బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ తో అలరించనుంది రష్మిక. నేడు ఆమె బర్త్ డే కావడంతో ఆయా సినిమాల మేకర్స్ అప్డేట్స్ ఇస్తున్నారు. నటుడు, డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక.. గర్ల్ ఫ్రెండ్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్.. హీరో ఇంట్రడక్షన్ వీడియో రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ మూవీ టీజర్.. నేడు రిలీజ్ చేస్తామని రాహుల్ రవీంద్రన్ ఇప్పటికే ప్రకటించారు. కానీ రష్మిక ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. “ఆమె కన్నా ముందు ఆమె కళ్లు నవ్వుతాయి. ఆమె మాట్లాడని మాటలు కూడా మాట్లాడతాయి. గర్ల్ ఫ్రెండ్ ను పరిచయం చేస్తున్నాం. నేషనల్ క్రష్ కు హ్యాపీ బర్త్ డే” అంటూ మేకర్స్ పోస్ట్ చేశారు. పోస్టర్ లో రష్మిక ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టింది. 90 డ్రెస్సింగ్ స్టైల్ లో ఆకట్టుకుంటుంది. ఆమె చేతికి ఉన్న వాచ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ప్రస్తుతం రష్మిక ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. అందాల రాక్షసి మూవీతో టాలీవుడ్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్.. గర్ల్ ఫ్రెండ్ సినిమాను గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. చి ల సౌతో డైరెక్టర్ గా మారిన ఆయన.. ఐదేళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. 2024 లో ప్రేక్షకుల ముందుకు రానుందని సినీ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలేని ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అల్లు అరవింద్ ఇన్వాల్వ్మెంట్ ఉండడంతో మూవీపై మంచి అంచనాలు నెలకొన్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహీద్ బాణీలు కడుతున్నారు. కృష్ణన్ వసంత సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళ భాషల్లో రిలీజ్ అవ్వనున్న ఈ సినిమా.. ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

## చైతు మాటతో కన్ఫ్యూజన్ తీరినట్లే..

టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్య.. ప్రస్తుతం తండేల్ మూవీతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్య.. ప్రస్తుతం తండేల్ మూవీతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. చందూ మొండేటి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుండగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఎప్పటికప్పుడు షూటింగ్ అప్డేట్స్ ఇస్తూ.. సినిమాపై మంచి హైప్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఉత్తరాంధ్ర కు చెందిన కొందరు మత్స్యకారుల నిజ జీవితం ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. అయితే ఈ మూవీ కన్నా ముందు దూత వెబ్ సిరీస్ తో సూపర్ హిట్ కొట్టారు నాగచైతన్య. విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన ఈ హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అయ్యి అదిరిపోయే రెస్పాన్స్ అందుకుంది. అనేక రికార్డులు సృష్టించింది. కొన్ని నెలలపాటు ట్రెండింగ్ నెం.1లో నిలిచింది. దీంతో ఆడియన్స్.. ఈ సిరీస్ సీక్వెల్ కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. త్వరలోనే దూత-2 రానుందని ఆ మధ్య వార్తలు కూడా వచ్చాయి. కానీ ఇటీవల జరిగిన అమెజాన్ ప్రైమ్ వీడియో ఈవెంట్‌లో దూత-2 గురించి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ఫ్యాన్స్ అంతా నిరాశ వ్యక్తం చేశారు. తాజాగా నాగచైతన్య దూత-2 గురించి హింట్ ఇచ్చారు. ఆ సిరీస్ టీమ్ తో దిగిన పిక్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. “దూత విజయం పిలుపు! ఇది చాలా సంతృప్తికరం గా ఉంది! త్వరలో మరిన్నిటి కోసం ఎదురు చూస్తున్నాను” అని ట్వీట్ చేశారు. దీంతో త్వరలోనే దూత-2 అధికారిక అప్డేట్ రానుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ సిరీస్ లో పార్వతి, ప్రాచీ దేశాయ్, ప్రియా భవానీ శంకర్ ముఖ్య పాత్రల్లో నటించారు. విక్రమ్ కుమార్ తన మార్క్ ను చూపించారు. చైతూతో తీసిన థాంక్యూ మూవీ ఫ్లాప్ అయినా.. ఈ సిరీస్ తో మాత్రం అందరి దృష్టిని ఆకర్షించారు డైరెక్టర్ విక్రమ్. ఇంతకముందు ఆయన అక్కినేని కుటుంబంతో మనం మూవీ తీసిన విషయం తెలిసిందే. ఇక దూతలో నాగచైతన్య ఓ పత్రిక ఎడిటర్ సాగర్ వర్మగా కనిపించారు. అనుకోని పరిస్థితుల్లో భవిష్యత్తులో జరగబోయే హత్యల వివరాలు తెలుసుకుంటారు. ఆ తర్వాత మర్డర్లకు సాక్షిగా మారుతారు. దీంతో ఆయన ఫ్యామిలీ ఇబ్బందుల్లో పడుతుంది. ఆ తర్వాత ఏం జరిగిందనేది సిరీస్. ఇక దూత సీజన్ 2లో ఎలాంటి థ్రిల్లింగ్ సీన్స్ ఉంటాయో, అఫీషియల్ అప్డేట్ ఎప్పుడు వస్తుందోనని ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారు.



## ధోని బొమ్మ చూపించి మరి..!




బఫరింగ్ సుఫర్ చేయొచ్చు. కానీ ఒక్కసారి లోడ్ అయితే మాత్రం ఎక్స్ ప్లోడ్ అవుతుంది లోడింగ్ అని పెట్టాడు అడివి శేష్. కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చు కానీ రావడం మాత్రం పక్కా అని పవన్ కళ్యాణ్ డైలాగ్ ఉంది కదా ఇప్పుడు దాన్ని మోడ్రనైజ్ చేస్తూ యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ అడివి శేష్ తన జీ 2 గురించి చిన్న హింట్ ఇచ్చాడు. ప్రస్తుతం డెకాయిట్, గూడచారి 2 సినిమాల్లో నటిస్తున్న అడివి శేష్ ఆ సినిమాల అప్డేట్ కోసం ఆడియన్స్ ఆసక్తిగా ఉన్నారన్న విషయాన్ని గుర్తించాడు. అందుకే జి2 గురించి ఒక క్రేజీ అప్డేట్ ఇచ్చాడు. బఫరింగ్ సుఫర్ చేయొచ్చు. కానీ ఒక్కసారి లోడ్ అయితే మాత్రం ఎక్స్ ప్లోడ్ అవుతుంది లోడింగ్ అని పెట్టాడు అడివి శేష్. అయితే ఈ కామెంట్ ఒక్కటి పెడితే మ్యాటర్ ఎలా కన్వే అవుతుంది. అందుకే ఎంఎస్ ధోని ఫోటో ఒకటి జత చేశాడు. ఆఫ్టర్ 303 డేస్ ఎం.ఎస్ ధోని మరో విధ్వంసకరమైన ఇన్నింగ్స్ ఆడాడు. ధోని ఫ్యాన్స్ అంతా కూడా ఎంజాయ్ చేసేలా ఆ మ్యాచ్ నడిచింది. అయితే ఆ ఫోటో పెట్టి అడివి శేష్ జీ 2 లోడింగ్ అని పెట్టాడు. 2018లో వచ్చిన గూఢచారి సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ప్రస్తుతం గూఢచారి 2 సెట్స్ మీద ఉంది. జి 2 సినిమాను విజయ్ కుమార్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా ను ధోని ఇన్నింగ్స్ తో పోల్చాడు అంటే అడివి శేష్ ప్లాన్ నెక్స్ట్ లెవెల్ లోనే ఉందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పాటుగా డెకాయిట్ తో వస్తున్నాడు అడివి శేష్. డెకాయిట్ సినిమా లో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆమధ్య వచ్చిన డెకాయిట్ టీజర్ కూడా ఇంప్రెస్ చేసింది. ఏది ఏమైనా తన మార్క్ ప్రత్యేకమైన సినిమాలతో అడివి శేష్ అదరగొట్టేస్తున్నాడు. రాబోతున్న గూఢచారి 2, డెకాయిట్ సినిమాలు కూడా ధోని ఇన్నింగ్స్ లానే దుమ్ము దులిపేస్తాడేమో చూడాలి.

## రజినీ-లోకేశ్ సినిమాలో బాలీవుడ్ స్టార్ ఫిక్స్..

సూపర్ స్టార్ రజనీకాంత్-లోకేశ్ కనగరాజ్ కాంబోలో సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ హీరోను తీసుకున్నట్లు టాక్. అది ఎవరంటే? సూపర్ స్టార్ రజనీకాంత్- దర్శకుడు లోకేష్ కనగరాజ్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ మూవీ టైటిల్ రివీల్ కూడా ఈ నెలలోనే ఉన్నట్లు ఇప్పటికే లోకేష్ ప్రకటించారు. అయితే తాజాగా ఈ సినిమా క్యాస్టింగ్‌పై సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వస్తున్నాయి. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రజనీ మాఫియా డాన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. షారుక్ నో.. మరి! తాజా సమాచారం ప్రకారం.. ‘తలైవర్ 171’లో కింగ్ ఖాన్ షారుక్‌కి లోకేష్ కనగరాజ్ ఒక ముఖ్యమైన పాత్రను ఆఫర్ చేసినట్లు తెలిసింది. అయితే ఈ ఆఫర్‌ను షారుక్ సున్నితంగా తిరస్కరించినట్లు టాక్. స్క్రిప్ట్, తన రోల్ నచ్చినప్పటికీ ఫుల్ లెంగ్త్ పాత్రల్లోనే నటించాలని అనుకుంటున్నట్లు షారుక్ చెప్పారట. దీంతో ఈ పాత్ర కోసం మరో స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్‌ని సంప్రదించారట లోకేష్. రోల్ బాగా నచ్చడంతో సినిమాకి సైన్ చేసేందుకు రణవీర్ ఒప్పుకున్నారట. త్వరలోనే దీనిపై అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇదే జరిగితే హిందీలో తలైవర్ 171కి మంచి బజ్ వచ్చే అవకాశం ఉంది. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇక ఇటీవల మీడియాతో మాట్లాడుతూ తలైవర్ 171పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. “ప్రస్తుతం తలైవర్ 171 (వర్కింగ్ టైటిల్) సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను. అందుకే ఎవరికీ అందుబాటులో లేను. నాతో మాట్లాడేందుకు చాలా మంది నాకు ఫోన్లు చేస్తున్నారు. కానీ వారందరికీ చెప్పే విషయం ఏంటంటే నేను 2-3 నెలలుగా అసలు ఫోన్‌యే వాడటం లేదు. కేవలం రజినీ సార్‌తో మాత్రమే టచ్‌లో ఉన్నాను. ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ కోసం నాకు మరో 2-3 నెలల సమయం పడుతుంది.” అంటూ లోకేష్ చెప్పారు.

ఇటీవలి కాలంలో సౌత్ సినిమాల్లో పలు ముఖ్యమైన పాత్రలను బాలీవుడ్ హీరోలకి ఇస్తున్నారు డైరెక్టర్లు. కేజీఎఫ్, లియో, డబుల్ ఇస్మార్ట్ సినిమాల్లో బాలీవుడ్ హీరో సంజయ్ దత్ విలన్ రోల్ పోషించిన సంగతి తెలిసిందే.

## 'రామాయణం' కోసం ఆస్కార్ విన్నర్లు..



వెండితెరపై రామాయణ, మహాభారతాలు ఎన్ని సార్లు చూసినా, ఎవరు ఎన్ని రకాలుగా తీసినా కూడా ఆడియెన్స్ మాత్రం ఎప్పుడూ వాటిని చూసేందుకు రెడీగా ఉంటారు. నితిష్ తివారి ఇప్పుడు రామాయణం మీద ఫుల్ ఫోకస్ పెట్టినట్టుగా కనిపిస్తోంది. ఈ మూవీ మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా ప్రారంభం అయినట్టుగా తెలుస్తోంది. మహాభారతం సినిమాను తెరపైకి తీసుకు రావాలని రాజమౌళి అనుకున్న సంగతి తెలిసిందే. కానీ అది ఇప్పట్లో సాధ్యం కాదని ఆ దర్శక ధీరుడికి తెలుసు. ఇక రామాయణం మూవీని ఇప్పటికే చాలా మంది చాలా రకాలుగా తీశారు. గత ఏడాది ఆదిపురుష్ అంటూ ఓం రౌత్ తన పైత్యాన్ని ప్రదర్శించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ బాలీవుడ్ ప్రొడక్షన్స్‌తో కలిసి రామాయణం తీయాలని అనుకున్నారు. ఇక నితీష్ తివారి మాత్రం ఈ రామాయణం ప్రాజెక్ట్ మీద ఎప్పటి నుంచో ఫోకస్ పెట్టి ఉన్న సంగతి తెలిసిందే. నితీష్ తివారి తీయనున్న ఈ రామాయణం మీద ఎప్పుడూ ఏదో ఒక రూమర్ వస్తూనే ఉంటుంది. రణ్ బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా కనిపిస్తారని వార్తలు వస్తుంటాయి. ఈ మూవీ తెలుగు వర్షన్‌కు త్రివిక్రమ్ మాటలు అందిస్తాడనే రూమర్ కూడా వచ్చింది. ఈ మూవీ కోసం ఇంటర్నేషనల్ మ్యూజిక్ డైరెక్టర్‌ను పట్టుకొస్తున్నారట. ఆస్కార్ అవార్డులు గెలిచిన ఏ ఆర్ రెహమాన్, హన్స్ జిమ్మర్‌లు రామాయణం కోసం పని చేస్తారట. ది లయన్ కింగ్, గ్లాడియేటర్, పైరేట్స్ ఆఫ్ ది కరీబియన్, ది డార్క్ నైట్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్, మ్యాన్ ఆఫ్ స్టీల్, ఇంటర్‌స్టెల్లార్, డంకిర్క్, నో టైమ్ టు డై వంటి ఎన్నో కల్ట్ సినిమాలకు హన్స్ జిమ్మర్ పని చేశారు.


# రూపే క్రెడిట్ కార్డు వాడుతున్నారా.....?



రూపే క్రెడిట్ కార్డు వినియోగదారులకు కొన్ని కొత్త ఫీచర్లు రాబోతున్నాయి. ఈమేరకు యూపీఐ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించి వీటిని త్వరలో అమలు చేయబోతున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకటించింది. రూపే క్రెడిట్ కార్డును వినియోగించి యూపీఐ లావాదేవీలు జురుపుతుంటారు. అయితే సంబంధిత యూపీఐ యాప్‌లోనే ఆ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుకునే సదుపాయం కల్పిస్తున్నారు. క్రెడిట్ అకౌంట్ బిల్ పేమెంట్, ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్ ఆప్షన్, లిమిట్ మేనేజ్‌మెంట్ వంటి ఫీచర్లను సైతం అందుబాటులోకి తీసుకురానున్నారు. రూపే కార్డు అందిస్తున్న బ్యాంకులు లేదా ఇతర సంస్థలు మే 31 కల్లా ఈ ఫీచర్లను అమలులోకి తీసుకురావాలని ఎన్‌పీసీఐ తెలిపింది. ఇప్పటికే రూపే క్రెడిట్ కార్డులను యూపీఐ లావాదేవీల కోసం అనుసంధానం చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్‌తో కార్డులను లింక్ చేసుకోవచ్చు. ఎన్‌పీసీఐ తాజా నిర్ణయం వల్ల ఇకపై రూపే క్రెడిట్ కార్డుల వినియోగం మరింత సులభతరం కానుంది.

లింక్ చేసిన యూపీఐ యాప్‌లోనే లావాదేవీలను ఈఎంఐగా మార్చుకోవచ్చు. చెల్లింపులు చేసే సమయంలోనే ఈఎంఐ ఆప్షన్ కూడా అందుబాటులోకి రానుంది. ఈఎంఐ రేట్లకు సంబంధించిన జాబితా కూడా అక్కడే కనిపిస్తుంది.

# ఇక యూపీఐతో డబ్బులు డిపాజిట్ చేయొచ్చు




**ముంబై :** ఈ ఎండాకాలంలో కూరగాయల ధరల కదలికల్ని పరిశీలించాల్సిన అవసరం మాకున్నది. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలన్నదే మా లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ఆహార ద్రవ్యోల్బణం అదుపు చాలా కీలకం. కానీ జూన్‌దాకా వడగాలుల ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ చెప్తున్నది. మొత్తానికి సాధారణ వర్షపాతం ఈసారి ఉంటుందనే ఆశిస్తున్నాం. అదే జరిగితే పంట దిగుబడులు బాగుంటాయి. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అయితే భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం కూడా ఉంటున్నది. చమురు ధరలూ కీలకమే. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) అప్లికేషన్ల (యాప్స్)కు మరింత కిక్కిచ్చే నిర్ణయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీసుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను చేపట్టిన తొలి ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎంతో ప్రజాదరణ పొందిన యూపీఐ వినియోగం ద్వారా బ్యాంకుల్లో నగదు డిపాజిట్లకు వీలు కల్పించనున్నట్టు స్పష్టం చేశారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన విధివిధానాలను తీసుకొస్తామని చెప్పారు. ఈ సదుపాయం గనుక అందుబాటులోకి వస్తే మొబైల్ ఫోన్ యూజర్లకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువైనట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం డెబిట్ కార్డులతోనే బ్యాంకులు, ఏటీఎం సెంటర్లలో ఉన్న క్యాష్ డిపాజిట్ మెషీన్ల (సీడీఎం) ద్వారా ఖాతాల్లో నగదును జమ చేసుకునే సౌకర్యం ఖాతాదారులకున్నది. ఈ నేపథ్యంలో ఇప్పుడు యూపీఐతో సీడీఎంల్లో నగదు డిపాజిట్ సదుపాయాన్ని తెచ్చేందుకు ఆర్బీఐ నిర్ణయించింది.

దీనివల్ల కస్టమర్లకు మరింత సులువుగా పనైపోతుందన్న భావనను ఆర్బీఐ వెలిబుచ్చుతున్నది. ఇప్పటికే యూపీఐ ద్వారా కార్డ్-లెస్ క్యాష్ విత్‌డ్రాయల్స్ సౌకర్యం ఏటీఎంల్లో ఉన్నది తెలిసిందే. వినియోగదారుల సౌకర్యార్థం థర్డ్-పార్టీ యూపీఐ యాప్స్ ద్వారా ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల (పీపీఐ) అనుసంధానానికి అనుమతినివ్వాలని ఆర్బీఐ నిర్ణయించింది.

# రికార్డ్ బద్దలు కొడుతున్న బంగారం, వెండి ధరలు....!



చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి. ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి. ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. మరోవైపు, బంగారం గురించి మాట్లాడితే, ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు రూ.70 వేలకు చేరుకున్న తర్వాత కూడా, 4 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది.

# విస్తరణ దిశగా మహారాజా, 5,700 మంది ఉద్యోగుల నియామకం..!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 3,800 మందికి పైగా క్రూ సిబ్బందితోపాటు 5,700 మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నది. ఎయిర్ ఇండియాకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఐదేండ్ల పరివర్తన ప్రణాళికలో భాగంగా మహారాజా కొత్త నియామకాలు చేపట్టింది. తాజాగా 11 అంతర్జాతీయ రూట్లతోపాటు 16 కొత్త మార్గాల్లో విమాన సర్వీసులు నడుపుతోంది. ఎయిర్ ఇండియా శిఖలో కొత్తగా నాలుగు ఏ320 నియోస్, 14 ఏ321 నియోస్, ఎనిమిది బీ777, మూడు ఏ350 విమానాలు జత కలిశాయి. ఏడాది కాలంలో నియమించుకున్న వారిలో క్యాడెట్ పైలట్లు అమెరికాలోని భాగస్వామ్య ఫ్లయింగ్ స్కూళ్లలో శిక్షణ పొందారు. వారిలో తొలి బ్యాచ్ ఈ నెలాఖరులో విధుల్లో చేరతారని ఎయిర్ ఇండియా సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ శుక్రవారం సిబ్బందికి పంపిన మెసేజ్‌లో తెలిపారు. ప్రైవేటీకరణ తర్వాత నియమితులైన క్యాబిన్ టీం తమ శిక్షణ పూర్తి చేసుకుని సర్వీసులో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని క్యాంప్‌బెల్ విల్సన్ చెప్పారు.




ఐదేండ్ల విహాన్.ఏఐ ప్లాన్‌లో భాగంగా ఎయిర్ ఇండియా 3800 మందికి పైగా ఫ్లయింగ్ స్టాఫ్, 1950 మందికి పైగా నాన్ ఫ్లయింగ్ సిబ్బందిని నియమించుకున్నది. ఇదిలా ఉంటే, టాటా సన్స్ ఆధీనంలోని బడ్జెట్ క్యారియర్ విస్తారా ఎయిర్ లైన్స్‌ను ఎయిర్ ఇండియాలో విలీనం చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో విస్తారా పైలట్ల వేతన సవరణతోపాటు పలు అంశాలపై విస్తారా పైలట్లు సమ్మెకు దిగారు. విస్తారా పైలట్ల సమ్మెకు రెండు ఎయిర్ ఇండియా యూనియన్లు మద్దతు పలికాయి.

# ఈవీ మార్కెట్లో లమరో స్టార్టప్ ఎంట్రీ..!




**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా ఈవీ స్కూటర్లకు ఆదరణ పెరుగుతుంది. భారతదేశంలో కూడా ఈవీ బైక్స్‌తో పోలిస్తే ఈవీ స్కూటర్ల అమ్మకాలు రికార్డులను సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకూ సరికొత్త ఈవీ స్మార్ట్ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా నోయిడాకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ స్టార్టప్ ఏఎంఓ మొబిలిటీ జాంటీ ఐ ప్రో పేరుతో సరికొత్త హై-స్పీడ్ స్మార్ట్ టూ-వీలర్‌ను పరిచయం చేసింది. దీని ధర రూ.1.15 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ కొత్త మోడల్ టైర్-I, టైర్-II నగరాల్లో ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను, అలాగే చివరి-మైల్ డెలివరీ సెక్టార్‌ను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలుపు, నీలం, బూడిద రంగుల్లో లభిస్తుంది. ఈ నేపథ్యంలో జాంటీ ఐ ప్రో గురించి వివరాలను తెలుసుకుందాం. జాంటీ ఐ ప్రో స్కూటర్ ఏఎంఓ మొబిలిటీ 200 కంటే ఎక్కువ డీలర్‌షిప్‌ల ద్వారా మార్కెట్‌లో అందుబాటులో ఉంది. వేగంగా విస్తరిస్తున్న భారతీయ ఈవీ మార్కెట్‌లో 50 శాతం వాటాను లక్ష్యంగా చేసుకుని ఈ స్వదేశీ మోడల్ లాంచ్ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో జాంటీ ఐ ప్రోకు సంబంధించిన 30,000 యూనిట్లను ఉత్పత్తి చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చస్తే 120 కిమీ పరిధిని అందిస్తుంది. స్మార్ట్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో పాటు 2.52 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్కూటర్ వేగవంతమైన ఛార్జర్ ద్వారా దాదాపు 3.5 గంటల్లో పూర్తిగా ఛార్జింగ్ అవుతుది. అదనంగా వాహనం మూడు-స్పీడ్ మోడ్‌లను అందిస్తుంది. ఎకనామిక్, సిటీ రైడ్, పవర్ మోడ్ ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ స్కూటర్ గంటకు 60 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.

# హైదరాబాద్‌లో మివీ మరో ప్లాంట్...!



**హైదరాబాద్ :** ఆడియో ఎలక్ట్రానిక్స్ సంస్థ మివీ (ఆవిశ్‌కరణ్ ఇండస్ట్రీస్).. హైదరాబాద్‌లోని తుక్కుగూడ వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పత్తి కేంద్రానికి శుక్రవారం భూమిపూజ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ కో-ఫౌండర్, సీఎంవో మిధుల దేవభక్తుని మాట్లాడుతూ.. ఏడు ఎకరాల స్థలంలో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి రానునున్నట్లు, తద్వారా మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఇప్పటికే శంషాబాద్‌లో ఉన్న యూనిట్‌ను భవిష్యత్తులో ఇక్కడికి తరలించే ప్రతిపాదన కూడా ఉన్నదన్నారు. వచ్చే ఐదేండ్లలో రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించిన ఆమె.. ఇందుకోసం కొత్తగా మరో మూడు విభాగాల్లోకి ప్రవేశించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఐవోటీ పరికరాలు, కెమెరా, టీవీల విభాగాల్లో ఉన్న అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఈ యూనిట్‌లోనే ఉత్పత్తులను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

# ఐపీవో వైపు ఎన్ఎస్ఈ చూపు.....




**ముంబై :** స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూ యోచనలో ఉంది. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నుంచి అనుమతులు లభించిన తదుపరి సవరించిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేయనున్నట్లు ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ వెల్లడించారు. వెరసి సెబీ నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించాక మరోసారి ఐపీవో సన్నాహాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అధిక రిస్కులుగల డెరివేటివ్స్‌లో లావాదేవీలు చేపట్టవద్దంటూ ఈ సందర్భంగా రిటైల్ ఇన్వెస్టర్లను హెచ్చరించారు. ఈ విభాగంలో తగినంత సమాచారమున్న ఇన్వెస్టర్లు మాత్రమే ట్రేడింగ్ చేయగలరని తెలియజేశారు. సెబీ పరిశీలన ప్రకారం 10మంది ట్రేడర్లలో 9మంది నష్టపోయినట్లు ప్రస్తావించారు. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ(బీఎస్ఈ) 2017లోనే పబ్లిక్ ఇష్యూకి వచ్చింది. సెబీ నిబంధనల ప్రకారం ఎన్ఎస్ఈలో లిస్టయ్యింది. అయితే లిస్టింగ్ సమయంలో చౌహాన్ బీఎస్ఈ సీఈవోగా బాధ్యతలు నిర్వహించడం గమనార్హం! ఎక్స్ఛేంజీ సుపరిపాలన విషయంలో కొంతమంది మాజీ ఎగ్జిక్యూటివ్‌లు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఆరోపణలతో ఎన్ఎస్ఈపై సెబీ దర్యాప్తునకు తెరతీసిన సంగతి తెలిసిందే. దీంతో ఎన్ఎస్ఈ లిస్టింగ్ ప్రణాళికలకు బ్రేక్ పడింది. కోలొకేషన్ సౌకర్యాలను అక్రమంగా వినియోగించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. తద్వారా కొంతమంది ట్రేడింగ్ సభ్యులకు ముందస్తు ప్రవేశం కల్పించినట్లు ఆరోపణలు తలెత్తాయి. కాగా.. 2016 డిసెంబర్‌లో ఎన్ఎస్ఈ ఐపీవో చేపట్టేందుకు వీలుగా సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. తద్వారా రూ. 10,000 కోట్ల సమీకరణకు ప్రణాళికలు వేసింది. దీనిలో భాగంగా ఎన్ఎన్ఈ వాటాదారులు 22 శాతం ఈక్విటీని విక్రయించేందుకు ఆసక్తి చూపారు. అయితే 2020లోనూ ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో విక్రమ్ లిమాయే సెబీ అనుమతుల తదుపరి ఐపీవో ప్రాసెస్‌ను ప్రారంభించేందుకు ప్రణాళికలు వేసినప్పటికీ ముందుకుసాగలేదు.

# అదానీ రూ.2.3 లక్షల కోట్ల పెట్టుబడులు.....!




అహ్మదాబాద్: పునరుత్పాదక ఇంధన రంగంపై 2030 నాటికి సుమారు రూ.2.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ ప్రకటించింది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యాల విస్తరణతో పాటు సౌర, పవన విద్యుత్ తయారీ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ నిధులను వినియోగిస్తామని తెలిపింది. దేశీయ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన సంస్థ అయిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం సుమారు రూ.1.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. గుజరాత్‌లోని ఖావ్డాలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రస్తుతం 2 గిగావాట్ల మేర జరుగుతుండగా, దీన్ని 30 గిగావాట్లకు చేర్చాలనే లక్ష్యంతో పని చేస్తోంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో మరో 6-7 గిగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఇంకో రూ.50,000 కోట్లు వెచ్చించనుంది. అదానీ గ్రూప్‌లో కీలకమైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ అనుబంధ సంస్థ అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఏఎన్ఐఎల్) గుజరాత్ ముంద్రాలోని ప్లాంట్‌లో సౌర సెల్, పవన టర్బైన్ తయారీ సామర్థ్యం పెంపునకు రూ.30,000 కోట్లు ఖర్చు చేయనుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్) ప్రస్తుతం 10,934 మెగావాట్ల (10.93 గిగావాట్ల) ఆపరేటింగ్ పోర్ట్‌ఫోలియో కలిగి ఉండగా, 2030 నాటికి 45 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. '2,000 మెగావాట్ల (2 గిగావాట్లు) ప్లాంటు కార్యకలాపాలను ఖావ్డాలో ప్రారంభించాం. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో మరో 4 గిగావాట్ల సామర్థ్యాన్ని జత చేయాలనుకుంటున్నాం. తర్వాత ప్రతి ఏడాది 5 గిగావాట్లను జత చేరుస్తామ'ని ఏజీఈఎల్ ఎండీ వినీత్ ఎస్.జైన్ వెల్లడించారు. దేశీయ పునరుత్పాదక ఇంధన సంస్థలు, ఎగుమతి విపణి అవసరాలను తీర్చేందుకు ఏఎన్ఐఎల్ తన సెల్, మాడ్యూల్ తయారీ ప్లాంట్ (ముంద్రా) సామర్థ్యాన్ని ప్రస్తుత 4 గిగావాట్ల నుంచి 2026-27 నాటికి 10 గిగావాట్లకు తీసుకెళ్లడానికి చూస్తోందని ఏఎన్ఐఎల్ బోర్డులో డైరెక్టర్‌గానూ కొనసాగుతున్న వినీత్ వివరించారు.

# వంద రోజుల పాలనలో 200 మంది రైతులు చనిపోయారు: హరీష్ రావు



సంగారెడ్డి: పటాన్ చెరులోని రుద్రారం గ్రామ పరిధిలో గణేష్ గడ్డకు మనకు అచ్చొచ్చిన స్థలమని ఎంపి గెలుపు పక్కా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మెదక్ పార్లమెంటులో 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యిందని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందని, హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని, ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని సిద్ది గణపతి దేవాలయం (గణేష్ గడ్డ) సమీపంలో భారత రాష్ట్ర సమితి మెదక్ లోక్ సభ ఎన్నికల ప్రచార రథాలను రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాలో మాట్లాడారు. పదివేల రూపాయలు మా అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు హక్కు అడగాలని, పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని, నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు. రైతులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అభయహస్తం అక్కరకు రాని హస్తం అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్టు బంద్ అయ్యిందని, తిట్లు వచ్చాయని, వరికి 500 బోనస్ ఇవ్వలేదు అని అడిగారు. 15 వేల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, భాష, సంస్కారం ఉండాలి కదా అని, వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, ఫేక్ వార్తలతో ఎన్నో రోజులు ఉండరని, మీలాంటి వారికి గుణపాఠం తప్పదని హరీష్ రావు హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో 38 వేల ఓట్ల మెజార్టీతో మహిపాల్ రెడ్డిని గెలిపించారని, పటాన్ చెరులో ఉంటారని, రేపు ఎంపిగా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తారని చెప్పారు.

గల్లీ గల్లి తెలిసిన వ్యక్తి వెంకటామ్రిరెడ్డి అని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విప్పుతాడని, ఎంతో మందికి సాయం చేశారని, వంద కోట్లతో విద్యా నిధి ఏర్పాటు చేశారని, బిజెపి నేత రఘునందన్ మంచిగా పని చేస్తే దుబ్బాకలో ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని, అందుకే రఘునందన్ ను 54 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. వెంకట్రామి రెడ్డి అధికారికంగా అద్భుతమైన సేవలు అందించారని, పని చేసే కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని హరీష్ రావు ప్రశంసించారు.

పటాన్ చెరు అభివృద్ధికి గళం విప్పుతారని, గళం ఎత్తేవారు కావాలా? గులాం గిరీ చేసే వారు కావాలా? అని అడిగారు. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

# యువతి బుగ్గపై బిజెపి అభ్యర్థి ముద్దు!



కోల్‌కత: పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా ఉత్తర లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపి ఖగెన్ ముర్ము ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒక యువతి బుగ్గపై ముద్దుపెట్టుకోవడం తీవ్ర స్థాయిలో వివాదానికి దారితీసింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు బుధవారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ముర్ము ప్రవర్తనపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. చంచల్‌లోని శ్రీహిపూర్ గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముర్ము ఒక యువతి బుగ్గపై ముద్దు పెట్టుకున్న ఫోటోలు ఆయన సోషల్ మీడియా అకౌంట్లలోనే ముందుగా దర్శనమిచ్చాయి. అయితే వాటిని వెంటనే డెలిట్ చేశారు. కాగా..అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అదను కోసం వేచి చూస్తున్న అధికార తృణమూల్ కాంగ్రెస్ ఈ ఫోటోలను తన ఎక్స్ హ్యాండిల్‌లో షేర్ చేస్తూ ముర్ము చర్యను తప్పుపట్టింది. మహిళా రెజ్లర్లను లైంగికంగా వైధించే ఎంపీల నుంచి బెంగాలీ మహిళలపై అసభ్యకర పాటలు తీసే నాయకులు ఉన్న బిజెపిలో మహిలా వ్యతిరేకులకు కొరత లేదని వ్యాఖ్యానించింది. మోడీకా పరివార్ ఇప్పుడు నాకీ కా సమ్మాన్‌లో బిజీగా ఉన్నారని, వీరంతా అధికారంలోకి వస్తే వారేం చేయగలరో ఊహించుకోవచ్చని టిఎంసి పేర్కొంది. ఈ ఘటనను ఖండించిన టిఎంసి మాల్దా ఉపాధ్యక్షుడు దులాల్ సర్కార్ ఇది బెంగాలీ సంస్కృతికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ఓట్ల కోసం అడుక్కుంటున్న బిజెపి అభ్యర్థి అలా ఎందుకు చేయవలసి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాగా..ఈ వివాదంపై ముర్ము కూడా స్పందించారు. బా యువతి తన కుమార్తె లాంటిదని, అందుకే తాను అలా చేశానని ఆయన వివరించారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన వారెవరో ఎడిటింగ్ చేసి ఫోటోలు పెట్టారని, ఇది వారి నీచ మనస్తత్వాన్ని అద్దం పడుతోందని ముర్ము విమర్శించారు. తాను ముద్దు పెట్టుకున్న బాలిక తమ కుటుంబానికి చెందిన వ్యక్తేనని, తమ కార్యకర్తలలో ఒకరి కుమార్తెని ఆయన తెలిపారు. బెంగళూరులో నర్సింగ్ చదువుతున్న ఆ బాలికకు మంచి మార్కులు రావడంతో తాను ఆమెను అభినందనపూర్వకంగా బుగ్గ మీద ముద్దు పెట్టుకున్నానని, ఆయన చెప్పారు. మన సొంత పిల్లలను సైతం అలానే అభినందిస్తామని, ఆ సమయంలో ఆమె తల్లిదండ్రులిద్దరూ ఆమె పక్కనే ఉన్నారని, ఈ రోజు కూడా తాను అదే ప్రాంతంలో ప్రచారం చేశానని, దానిపై ఎవరూ చెడుగా మాట్లాడలేదని, ఓట్ల కోసం తృణమూల్ రాజకీయాలు చేస్తోందని ముర్ము విమర్శించారు.

# ఆప్‌కు షాక్... మంత్రి ఆర్‌కె ఆనంద్ రాజీనామా



న్యూఢిల్లీ : ఢిల్లీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ బుధవారం మంత్రివర్గం నుంచి వైదొలగడంతోపాటు ఆప్ కు రాజీనామా చేశారు. పార్టీలో దళితులకు ప్రాతినిధ్యం కల్పించలేదని ఆయన ఆరోపించారు. సాంఘిక సంక్షేమ శాఖతో సహా వివిధ శాఖలను నిర్వహిస్తున్న ఆనంద్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్ర నేతలలో దళితులు ఎవ్వరూ లేరని ఆరోపించారు. 'పార్టీ దళిత ఎంఎల్ఎలు, కౌన్సిలర్లు, మంత్రులను గౌరవించదు. ఇటువంటి పరిస్థితుల్లో తాము వంచనకు గురైనట్లు దళితులు అందరూ భావిస్తున్నారు. మనం సమ్మిళిత సమాజంలో నివసిస్తున్నాం. అయితే, దామాషా గురించి మాట్లాడడం తప్పు కాదు. ఈ పరిస్థితుల మధయ పార్టీలో కొనసాగడం నాకు కష్టం. అందుకే పదవికి రాజీనామా చేస్తున్నాను' అని ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌పై కూడా ఆయన విమర్శలు చేశారు. 'రాజకీయాలు మారితే దేశం కూడా మారుతుందని అర్వింద్ కేజ్రీవాల్ జంతర్ మంతర్ నుంచి చెప్పారు. రాజకీయాలు మారలేదు కానీ రాజకీయ నేత మారారు' అని పటేల్ నగర్ నియోజకవర్గం ఎంఎల్ఎ అయిన ఆనంద్ అన్నారు. రాజీనామా సమయం గురించిన ప్రశ్నకు ఆనంద్ సమాధానం ఇస్తూ, 'సమయం గురించి కాదు. మమ్మల్ని ఇరికిస్తున్నారనే భావనలో మేము మంగళవారం వరకు ఉన్నాం. కానీ హైకోర్టు తీర్పు అనంతరం మా వైపు నుంచే ఏదో తప్పు ఉందని అనిపించింది' అని చెప్పారు.

# కెనడా ఎన్నికలలో భారత్ జోక్యం లేదు

న్యూఢిల్లీ: కెనడా రాజకీయాలలో జోక్యం చేసుకోవడానికి భారత్ ప్రయత్నించలేదని కెనడా ఎన్నికలలో విదేశీ జోక్యం ఆరోపణలపై విచారణ జరుపుతున్న అధికారిక కమిషన్ స్పష్టం చేసింది. 2021లో జరిగిన కెనడా ఎన్నికలలో విదేశీ జోక్యం జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సీనియర్ కెనడియన్ అధికారులతో కూడిన కమిషన్ దర్యాప్తు జరుపుతోంది. కెనడా జాతీయ ఎన్నికలను ప్రభావితం చేయడానికి భారత్ ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని కమిషన్ ఎదుట హాజరైన ఒక ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. 2021 ఎన్నికల సందర్భంగా ప్రచారంలో జోక్యం చేసుకునేందుకు భారత ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని ఆ అధికారి కమిషన్‌కి తెలిపారు. అయితే కెనడాలో జరిగిన గత రెండు ఎన్నికలలో చైనా జోక్యం ఉన్నట్లు



కెనడా నిఘా సంస్థ గుర్తించినట్లు కమిషన్ ఎదుట ఒక అధికారి వాంగ్మూలం ఇచ్చారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ: చల్లా వంశీచంద్ రెడ్డి

**మక్తల్:** వెన్నుపోటు రాజకీయాలకు బీజేపీ నాయకురాలు డీకే అరుణ కేరాఫ్ అడ్రస్ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. డీకే అరుణ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆమె నైజం అని అన్నారు. ఇవాళ మధ్యాహ్నం మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు మద్దతు ఇచ్చారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా గద్వాలలో బీసీ ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ ఓటమిని జీర్ణించుకోలేక సొంత పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ శివారెడ్డికి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో తనను తాను లోకల్ అభ్యర్థిగా ప్రకటించుకుంటున్న డీకే అరుణ పానగల్ జడ్పిటిసిగా పోటీ చేసిన సమయంలో ఆమె ఎక్కడి లోకల్ అని ప్రశ్నించారు. ఆనాడు గుర్తుకురాని లోకల్ ఈరోజు ఎలా గుర్తుకొస్తుందని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీకే అరుణ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. గద్వాల నియోజకవర్గంలో



ఎవరిని అడిగినా డీకే అరుణను దొరసాని అంటారని తాను కూడా దొరసాని అంటానని ఆయన అన్నారు. పచ్చి రాక్షస రాజకీయాలు నడుపుతున్న డీకే అరుణకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తనను ఎంపిగా గెలిపించాలని వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, నాయకులు గడ్డంపల్లి హనుమంతు, బోయ రవికుమార్, బి.గణేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల రాజకీయాలకు వీరప్ప మొయిలీ స్వస్తి

బెంగళూరు : కాంగ్రెస్ సీనియర్ నేత, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ పార్టీ తనకు సర్వం ఇచ్చిందని, ఎన్నికల రాజకీయాలకు స్వస్తి పలుకుతున్నందుకు తనకు విచారం లేదని బుధవారం ప్రకటించారు. మాజీ కేంద్ర మంత్రి వీరప్ప మొయిలీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో చిక్కబళ్లాపూర్ నుంచి పోటీ చేయాలనే ఆసక్తితో ఉన్నారు. కానీ పార్టీ ఆయనకు టిక్కెట్ నిరాకరించింది. మొయిలీ 2009, 2014 పార్లమెంటరీ ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి గెలిచారు. కానీ 2019లో ఓడిపోయారు. '(ఎన్నికల రాజకీయాల నుంచి) రిటైర్ కావడానికి అది మంచి సాకు' అని ఆయన అన్నారు. ఎం మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ వంటి అదే వయస్సు ఉన్న పార్టీ నేతలు ఈ దఫా పోటీ చేయడం లేదు కనుక పోటీ చేయాలన్న ఆలోచన విరమించవలసిందని తనతో కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం చెప్పినప్పుడు తాను వెంటనే అంగీకరించానని 84 ఏళ్ల మొయిలీ తెలిపారు. మొయిలీ బెంగళూరులో 'పిటిఐ'తో మాట్లాడుతూ, 'నేను ఈ సారి చిక్కబళ్లాపూర్ నుంచి తిరిగి ఎన్నికయ్యేవాడినే' అని చెప్పారు. తాను నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నానని, అయితే నియోజకవర్గం ప్రజలతో అనుబంధం తెంచుకోవడం కష్టం అని



ఆయన చెప్పారు. తనను నిలబెట్టరాదన్న పార్టీ నిర్ణయం తనను బాధించలేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం నిర్ణయాలకు తాను ఎల్లప్పుడూ నిబద్ధమై ఉన్నట్లు మొయిలీ తెలిపారు. 'అధికారంపై తనకు వ్యామోహం ఉందనే అభిప్రాయం ప్రజలకు కలగరాదని అనుకుంటున్నాను. నేను పార్టీ కోసం పని చేస్తూనే ఉంటా. ఎన్నికల్లో పోటీ చేయను' అని మొయిలీ తెలిపారు.

# థరూర్‌కు మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ లీగల్ నోటీస్

తిరువనంతపురం: కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కాంగ్రెస్ ఎంపి శశి థరూర్‌కు లీగల్ నోటీస్ పంపారు. ఇటీవల ఒక టివి చానెల్‌లో తన పరువుకు నష్టం కలిగించే ప్రకటనలను థరూర్ చేశారని రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ నెల 26న జరగనున్న ఎన్నికల్లో తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గంలో శశి థరూర్‌పై చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారు. కీలక వోటర్లు, పారిష్ పూజారులు వంటి ప్రభావశీల వ్యక్తులకు లంచం ఇస్తున్నారని తనపై 'పూర్తిగా తప్పుడు సమాచారాన్ని' కాంగ్రెస్ ఎంపి ఇచ్చారని చంద్రశేఖర్ ఆరోపించారు. చంద్రశేఖర్ పరువు ప్రతిష్ఠలకు హాని కలిగించే ఉద్దేశంతో శశి థరూర్ ప్రకటనలు చేశారని, ఆయన వ్యాఖ్యలు తిరువనంతపురం క్రైస్తవ సమాజాన్ని, వారి నాయకులు వోట్లకు నగదు కార్యకలాపాలకు పాల్పడడం ద్వారా వారిని అవమానించారని నోటీస్‌లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎంపి ప్రకటనలు ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి)కి విరుద్ధమైనవని కూడా నోటీస్‌లో పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేత ఎన్నికల ప్రచారాన్ని దెబ్బ తీయడం, థరూర్‌కు ప్రయోజనం చేకూర్చడం ఆ ప్రకటనల లక్ష్యం అని కూడా నోటీస్‌లో ఆరోపించారు.



ఈ నెల 6న చంద్రశేఖర్‌పై చేసిన ఆరోపణలు అన్నిటినీ 'తక్షణం ఉపసంహరించాల'ని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆయనకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో మంత్రి 'ప్రతిష్ఠకు హాని కలిగించరాద'ని థరూర్‌కు పంపిన లీగల్ నోటీస్‌లో కోరారు. నోటీస్ అందిన 24 గంటల్లోగా సదరు షరతులను పాటించకపోతే సమర్థమైన న్యాయస్థానంలో సముచిత క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోగలమని నోటీస్‌లో హెచ్చరించారు.

# సందేశ్‌ఖాలీ నేరాలపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించిన కలకత్తా హైకోర్టు

కోల్‌కత: పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై నేరాలు, బలవంతపు భూ కబ్జాల ఆరోపణలపై సిబిఐ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది. సిబిఐ దర్యాప్తును న్యాయస్థానం పర్యవేక్షిస్తుందని చీఫ్ జస్టిస్ టిఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా చేపల చెరువులుగా మార్చడంపై లోతుగా దర్యాప్తు జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని సిబిఐని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మహిళలపై నేరాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరిపి నివేదికను ఇవ్వాలని సిబిఐని కోరింది. కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ ఆలోగా నివేదికను సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్‌ను ప్రశ్నించేందుకు జనవరి 5న సందేశ్‌ఖాలీకి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందంపై దాడి జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళలపై అత్యాచారాలకు, భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

# పిల్లిని రక్షించేందుకు బావిలోకి దూకి ఐదుగురు మృతి

ఓ పిల్లిని రక్షించేందుకు బావిలోకి దూకి ఐదుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మహారాష్ట్ర, అహ్మద్‌నగర్‌లోని వాడ్కి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో అర్థరాత్రి పాడుబడిన బావిలో పడిపోయిన పిల్లిని కాపాడేందుకు ప్రయత్నించి మొదట ఒకరు బావిలోకి దూకారు. అతని కోసం మరొకరు.. అలా ఒకరు తర్వాత మరొకరు.. మొత్తం ఐదుగురు బావిలోకి దూకి చనిపోయారు. చివర్లో తాడు సాయంతో బావిలోకి దిగిన ప్రాణాలతో బయటపడ్డాడు. బాధితుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి.. బావిలో నుంచి మృతదేహాలను బయటకు తీసి పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బావిని బయోగ్యాస్ కోసం వినియోగిస్తున్నారని.. ఈ క్రమంలో అందులో పడిన వారు ఊరిపిరాడక మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు చెప్పారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com